సావిత్రి పరిణయం - యక్షగానము.

ఇది.

వెస్టు వార్డు అండు కంపెనివారి

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడెను.

చెన్నపట్టణము.

1933

శ్రీ ర స్తు.

సావిత్రీ పరిణయము - యక్షగానము.

ఇష్టదేవతా ప్రార్థన.

ఉ. శ్రీరమణీశలేఖ గణసేవితపాదదిగంతకీర్తి విస్తారకబంధజాల ఘన తాపసవందిత నారసింహ వృత్రారిక పాళిహంత సిరిరాజిత చక్రపురీ వరంబునన్, వారధిరాడ్జినుస్థిరనివాస ననుంగరుణించు ప్రొక్కెదన్.

చ. సురపతివహ్నికాల సురసూదనవారిధిరాట్సమీరకి న్నరపతి భూతనాథులును నమ్మి ముదంబున గొల్చినట్టి మీ చరణపయోజము ల్మనుజసింహ మదిందయజేసి నేలుమీ ధరధరధీర చక్రపురిధాముడ నిన్ను దలంచి ప్రొక్కెదన్.

సుదర్శనస్తుతి.

చ. ఘనదురితారిజాల మదఖండనభంజ మయూఖరాజిచే ననయము సంతసంబొదవ మండితచర్మసుభూషణాలిచే ననుదినము ప్రసన్నహృదయ హరికి దక్షిణహస్తమందునన్ దనరిన చక్రరాజు మది దల్చెద భక్తి నహర్నిశంబులన్.

దేశికస్తుతి. ఉ. శ్రీపరవస్తువంశనిధి శీతకరుండగు శూరనాథురున్, తాప సరాత్కృపన్ ధరను ధన్యతనొందియు జేతనాళికిన్, నాపద లెల్ల బాపు చురహాస్యముల న్కృపజేసి యేలు యా, దీపిత జియ్యరాఖ్యుడగు దేశి కుపాదములన్ స్మరించెదన్.

లక్ష్మీస్తుతి. చ. కరయుగళంబున న్నరయు కంజముల న్నవపల్లవాంఘ్రివై, బరువడి నృత్యము ల్సలుపు బంగరుపేరుల తేజరిల్లుచున్, గుబ్బచ యుగ్మభారమున గుందినమధ్యము గల్గు లక్ష్మి నిన్నిరుపమభక్తితోడ మది నెంచి దలంచి స్తుతించి ప్రొక్కెదన్.

సరస్వతి స్తుతి.

ఉ. మంగళచర్యదాయి శుభమానితకీర్తి తటిల్లతాంగి సారంగ విశాల నేత్రి ఘనరంజితవీణధరాకరాబ్జసా, రంగసుయాన రత్నమణి రాజిత భూషణ భూషితాంగినన్, పొంగి సుశబ్దవాక్పటిమ ప్రోవు నుతించెద నమ్మ భారతీ.

సకలదేవతాస్తుతి.

చ. వలువను చండికేశ్వరుని నారదు డాదిజమానులన్ ధరావలయము నందునుండుకవివర్యులపూషణనోషధీశుని, న్వెలువముతోడ దిక్పతుల

యెనమ్మ! యిక మేము బోయ్యేము యింద్రునిసభలోకి గనుక యింకొక వార్త గలదు సుమ్మి! మాళవి యేతెంచి మదివిలసిల్లుచు విరిబోణిపోయివచ్చేము - మాయందు నీవుకరుణచాలగ వుంచుము నిరతంబుసఖులతోడ సురలోజమందునుండి-స్థిరమందుచాలగా ప్రసిద్ధికెక్కితిమె - వోవిరిబోణి పోయివచ్చేము.

చ. శ్రీనరసింహదాసుని విశేషకృపారస ముప్పతిల్లు స
న్నానము జేసి కీర్తు లనుమానము లేక నొసంగు చుండియుఁ
మానుగ సత్యధర్మ మనుమార్గము సంపదలిష్టకోర్కెలుఁ
మానక వచ్చినట్టివరమానరసింహుని కేను మ్రొక్కెదఁ.

మాళవి రాకడ దర్వు - అటతాళము.

శ్రీనరహరినిన్ను సేవించిమ్రొక్కెద - నారసింహా! అనుమానము లేకమన్నించిబ్రోవుమి-నార! కరిగాచిమకరిని శిరము ద్రుంచిన దేవ-నార! ధరలోననీనిజదాసదాసిని యేను- నార! నన్ను కరుణించిబ్రోవవే కారుణ్యసాగర- నార! పుడమిలో శ్రీచుక్కాపురమందు నెలకొన్న-నార! గడియుతడవుసేయకు నీదు దయకు పాత్రనసుమ్మి-నారసింహా!

చె-క. దొరసాని నీవుయెవ్వరో,పురమెయ్యదో నామమేదో పురుషుండెవడో, సిరివిలసిల్లగవస్తివి, సరగున తెరవెళ్లినీదుసరణియు జెపుమా-

మాళవి-వ. ఓచెలీ నాయొక్క వృత్తాంతము సకలవిద్వజ్జనులతో గూడుకొన్న సభ వినేటట్టుగ వెళ్ళి చెప్పగలనే మాయమ్మా.

మాళవి తెరవెళ్లేదరువు - ఆదితాళము.

తివి॥ బా॥ చారుబంగారు మొగ్గలపేరు చనువగలపైని జారివిలసిల్లు కాంతులుమీరు - గారవముతో శృంగారవతులు బలోత్కారికతో ననుగొలిచి యుందురు॥ బా॥ అంచయానరో వినవోయమ్మ - లాలితమయిన పంచబాణాని చిలుకానమ్మా - అంచితమగు మణులాభరణమ్ములు మించి ప్రకాశించు మెలతనే వోచెలి॥ బా॥ భానురాంగిరో వినవమ్మ కోమల చంపక నాసాసావిత్రికూతురమ్మ - వాసిగ చుక్కాపురీశునినమ్మియు భూనురో త్తముల పూజలుచేసెద॥ బాలా॥

చెలి-గీ. తరుణి నీయొక్క రూపసౌందర్యములును, జెప్పలేకాని మరియేమి చెప్పలేదు, సరగునను నీదుపురిపేరు వరునిపేరు, తల్లిదండ్రుల నామంబు లెల్ల జెపుమా.

మాళవి-ద్వి. చెప్పెదవినవమ్మచంచలనేత్రి, తప్పకతలి దండ్రికాతలపేరు నాతల్లిదయశాలి నవమోహనాంగి, నాతండ్రి ధర్మాత్ము డతిశూరుడమ్మ మద్రదేశముమాదిమగువరోవినవె, భద్రాంగుడగునాదు పతియొక్క పేరు యేనెట్లు జెప్పుదు యెలనాగనయ్యో, మానవతీనాదు మదికిసిగ్గవును ఘనయశుడగుభూకాంతుడోయమ్మ, అనువుగా నశ్వపతిఅనియందురిలను కోమలివినవెనాకూతురుయొక్క, నామంబుసావిత్రి నలినాయతాక్షి యారీతి నావార్త లెల్ల జెప్పితిని, నారీమణిరో నేడు నామీదచాల దయయుంచి నేనొక్క చిత్రంబు గంటి, అరమరలేక నీవంత వినవమ్మ చుక్కాపురీశుని సుదతిమణియొక్క, చక్కనకళచేత బిరుదుగలిగుండు.

చెలి-వ. ఓయమ్మా సకలజనసమ్మతంబుగా అటువంటి చిత్రము యొక్క మహాత్మ్య మెట్లాటిదో చెప్పవే దొరసాని.

మాళవి దరువు - అటతాళము.

శ్రీమించు చుక్కాపురము నెల్లకాలము - సన్నుతాంగి యభిరాముడౌ శ్రీలక్ష్మీరాయుడు పాలించు-సన్ను॥ పసనైనదాళింబ పనసమామిడినిమ్మ - సన్ను॥ అరటి పనుపుతోటలచేత బరగు చుక్కాపురి- సన్ను॥ శుకరాజశాయించ బకమయూరంబులు-సన్ను॥ పాలకీరథములచే పెంపెసగు చుక్కాపురి - స॥ కరిజంబుసూకర ఖడ్గచమరీ తేమో-సన్ను॥ వరహారి భల్లూకములతో నలరు చుక్కాపురి-సన్ను॥ ఈబ్రహ్మాండములో చాల ప్రబలుచుక్కాపురి-సన్ను॥ మకరాంకుశరహిత మనసూలు గలిగియు-సన్ను॥ చాల శుకవాణులతో నుండు సొగను చుక్కాపురి- సన్ను॥

కాదనమ్మా! యిక మేము బాధ్యేము యింద్రునిసభలోకి గనుక యింకొక వార్త గలదు సుమ్మి! మాళవి యేతెంచి మదివిలసిల్లుచు విరిబోణిపోయివచ్చేము - మాయందు నీవుకరుణచాలగ వుంచుము నిరతంబుసఖులతోడ మరకోజమందునుండి-స్థిరమందుచాలగా ప్రసిద్ధికెక్కితిమె - వోవిరిబోణీ పోయివచ్చేము.

చ. శ్రీనరసింహదాసుని విశేషకృపారస మున్పతిల్లు స
న్నానము జేసి కీర్తు లనుమానము లేక నొసంగుచుండియు
మానుగ సత్యధర్మ మనుమార్గము సంపదలిష్టకోర్కెలు
మానక వచ్చినట్టివరమానరసింహుని కేను మ్రొక్కెదన్.

మాళవి రాకడ దరువు - అటతాళము.

శ్రీనరహరినిన్ను సేవించిమ్రొక్కెద - నారసింహా! అనుమానము లేకమన్నించిబ్రోవుము-నార! కరిగాచిమకరిని శిరము ద్రుంచిన దేవ-నార! ధరలోననీనిజదాసదాసిని యేను- నార! నన్ను కరుణించిబ్రోవవే కారుణ్యసాగర- నార! పుడమిలో శ్రీచుక్కాపురమందు నెలకొన్న-నార! గడితదపుసేయకు నీదు దయకు పాత్రనసుమ్మి-నారసింహా!

చె.క. దొరసాని నీవుయెవ్వరో,పురమెయ్యదో నామమేదో పురుషుండెవడో, సిరివిలసిల్లగవస్తివి, సరగున తెరవెళ్లినీదుసరణియుజెపుమా.

మాళవి.వ. ఓచెలీ నాయొక్క వృత్తాంతము సకలవిద్వజ్జనులతో గూడుకొన్న సభ వినేటట్టుగ వెళ్ళి చెప్పగలనే మాయమ్మా.

మాళవి తెరవెళ్లేదరువు - ఆదితాళము.

బాలామణిని చినదాన్ని నాపేరు ముద్దుల మాళావియందురె వోయమ్మా! మేలుగాను శ్రీలుగదచె ముత్యాలకొంగు జీరాడవేంచేసి

తివి॥ బా॥ చారుబంగారు మొగ్గలపేరు చనువగలపైని జారివిలసిల్లు కాంతులుమీరు - గారవముతో శృంగారవతులు బలోక్కారికతో ననుగొలిచియుందురు॥ బా॥ అంచయానరో వినవోయమ్మ - లాలితమయిన పంచబాణాని చిలుకానమ్మా - అంచితమగు మణులాభరణమ్ములు మించి ప్రకాశించు మెలతనే వోచెలి॥ బా॥ భానురాంగిరో వినవమ్మ కోమల చంపక నాసాసావిత్రికూతురమ్మ - వాసిగ చుక్కాపురీశునినమ్మియు భూసురోత్తముల పూజలుచేసెద॥ బాలా॥

చెలి-గీ. తరుణి నీయొక్కరూపసౌందర్యములును, జెప్పితే కాని మరియేమి చెప్పలేదు, సరగునను నీదుపురిపేరు వరునిపేరు, తల్లిదండ్రుల నామంబు లెల్ల జెపుమా.

మాళవి-ద్వి. చెప్పెదవినవమ్మచంచలనేత్రి, తప్పకతలి దండ్రికాతలపేరు
నాతల్లిదయశాలి నవమోహనాంగి, నాతండ్రి ధర్మాత్ము డతిసూరుడమ్మ
మద్రదేశముమాదిమగువరో వినవె, భద్రాంగుడగునాదు పతియొక్క పేరు
యే నెట్టు జెప్పుదు యెలనాగనయ్యు, మానవతీనాదు మదికిసిగ్గవును
ఘనయశుడగుభూకాంతుడోయమ్మ, అనువుగా నశ్వపతిఅనియందురిలను
కోమలివినవెనాకూతురుయొక్క, నామంబుసావిత్రి నలినాయతాక్షి
యీరీతి నావార్త లెల్ల జెప్పితిని, నారీమణిరో నేడు నామీదచాల
చరియించె నేనొక్కచిత్రంబు గంటి, అరమరలేక నీవంత వినవమ్మ
చుక్కాపురీశుని సుదతిమణియొక్క, చక్కనికళచేత బిరుదుగలిగుండు.

చెలి-వ. ఓయమ్మా సకలజనసమ్మతంబుగా అటువంటి చిత్రముయొక్క మహాత్తు యెట్లాటిదో చెప్పవే దొరసాని.

మాళవి దరువు - అటతాళము.

శ్రీమించు చుక్కాపురము నెల్లకాలము - సన్నుతాంగి యభిరాముడా శ్రీలక్ష్మిరాయుడు పాలించు-సన్ను॥ పసనైనదాళింబ పనసమామిడినిమ్మ - సన్ను॥ అరటి పనుపుతోటలచేత బరగు చుక్కాపురి- సన్ను॥ శుకరాజరాయంచ బకమయూరంబులు-సన్ను॥ పాలకీరథములచే పెంపెసగు చుక్కాపురి - స॥ కరిజంబుసూకర ఖడ్గచమరీ లేమో-సన్ను॥ సరవారి భల్లూకములతో నలరు చుక్కాపురి-సన్ను॥ ఈబ్రహ్మాండములో చాల ప్రబలుచుక్కాపురి-సన్ను॥ మకరాంకుశరహిత మనసూలు గలిగియు-సన్ను॥ చాల శుకవాణులతో నుండు సొగను చుక్కాపురి- సన్ను॥

ధరణిపై యిటువంటి వరపురంబు లేదు- సన్ను! లక్ష్మీవరుడౌ నరకేసరి చుక్కాపురి-సన్ను!

చె-వ. ఓయమ్మా అటువంటి చుక్కాపురమును రక్షించినవాడు యెటువంటివాడు చెప్పవే మాతా.

మాళవి-సీ. మూడుకన్నులవాడు బూడిదజేసినవానితనూజునివనిత తండ్రి
కరములుద్రుంచగ నీమరదితండనిదాటు వానిశిరమునసుండు వానియ
న్న, తండ్రినిదిన్నట్టి ధన్యులరిపుతల్లి కొడుకుకు సారథి కొనినవాని,
కొడుకుతల్లిబావకొ ... కు గురునకు బాణపంక్తులిచ్చినవానిప్రజ్ఞహారుని,
సతినిగొనిపోయినవాని సుతునిరిపుని, వైరిశాతను గన్నట్టి వానిబట్టి,
జేరినటువంటివాడు మది కోరిచాల, పోషకర్తను జేసు యీపురము
నెపుడు.

చె-వ. ఓగజగామిని యీరీతిజెప్పితె తెలియనేరను గాన మనోభీష్టముగా తెలియజెప్పుమా తల్లీ:

మాళవి-వ. సదాశివుని చేత భస్మమైనవాడు మన్మథుడు, మన్మథునికుమారుడు అనిరుద్ధుడు, అనిరుద్ధునిభార్య వుషాసుందరి, వుషాసుందరి తండ్రి బాణాసురుడు, బాణాసురుని హస్తములు ద్రుంచినవాడు కృష్ణమూర్తి, ఇతనిమరది చంద్రుడు, చంద్రునితండ్రి సముద్రుడు, సముద్రమును దాటినవాడు హనుమంతుడు, హనుమంతునిధ్వజమం దుంచినవా డర్జునుండు, అర్జునుని అన్న భీముడు, భీమునితండ్రి వాయుదేవుడు, వాయువును తిన్నటువంటివి సర్పాలు, సర్పాలకుశత్రుడు గరుత్మంతుడు, గరుత్మంతునితల్లి వినత, వినతకొడుకు అనూరుడు, అనూరుని సారథిగా కొన్నవాడు సూర్యుడు, సూర్యునికొడుకు కర్ణుడు, కర్ణుని తల్లి కుంతి, కుంతిబావ ధృతరాష్ట్రుడు, ధృతరాష్ట్రునికొడుకు దుర్యోధనుడు, దుర్యోధనునిగురువు ద్రోణాచార్యులు, ద్రోణాచార్యులకు బాణబాణాసనము లిచ్చినవాడు పరశురాముడు, పరశురాముని గర్వమణచినవాడు శ్రీరాములు, శ్రీరాముల భార్య సీతాదేవి, సీతాదేవిని గొనిపోయిన వాడు రావణాసురుడు, రావణాసురుని కొడుకు యింద్రజిత్తు, ఇంద్రజిత్తువైరి యింద్రుడు, యింద్రునివైరి బలిచక్రవర్తి, బలిచక్రవర్తితాత ప్రహ్లాదుడు, ప్రహ్లాదుని తండ్రి హిరణ్యకశిపుడు, హిరణ్యకశిపుని జీరినవాడు నృసింహామూర్తి, అటువంటి నృసింహామూర్తి యెల్లప్పుడు చుక్కాపురమును రక్షించునే కొమ్మా.

చె-స. ఈరీతి చెప్పితివి సంతోషమాయె గాని తరువాత జెప్పవే దొరసానీ.

మాళవి దర్వు-జంపెతాళము.

భామరో నామనవిని గానవటె నావార్తనీకు ప్రేమతో వినుపింతు వినవటె. కోమలి సావిత్రినాదుకూతురు సురసిద్ధసాధ్యభామలాను నపహసించు నామరూప యౌవనముతో॥ భామ॥ ధారుణీవు డశ్వపతియును మణిఖచితమైన చారుభూషణములు మెరయుచు - శూరుడు జయబాహుబలుడు సుందరుండు మంత్రివరుడు-ధీరులుబల్ దండవంతులు తేజములతో మెలగుచుందురు॥ భామ॥ దానజనులు నన్నుగొలుతురు కస్తూరి మేనబూసి మనసుప్పొంగియుందురు-వాసిగ శ్రీచక్కాపురి నివాసుడై లక్ష్మీనరకేసరిని నమ్మిచాల కీర్తికెక్కిన భామరాంగిని॥ భామరో॥

సుందరుడను ప్రధాని రాకడ.

చ. చిరయశుడన్ సుమంత్రికులశేఖరుడన్ కులపర్వతంబులన్
ధర బడదన్నెదన్ నసురదండితశౌర్యభుజండ నిద్ధరన్
స్థిరముగ నేలు యశ్వపతి ధీసుతనన్ కృపచేశ నెప్పుడున్
వరములొసంగు చక్కపురి వాసుని నమ్మిన సుందరుండరా.

దర్వు - అటతాళం.

సుందరాంగుడనేవాడను రణశూరుడాను బండివాడను- అందముతోడను నమ్ములుధనువ్వూన పొందించి వైరులద్రుంచేటి॥ సుంద॥ సకలచిత్రంబులతోడను నేసమరంబుజేసేటివాడను - సుకుమారమైనయీసుందరదేహంబు ప్రకటితంబుగ కోటిభానుతేజంబునించు॥ సుం॥ ధారుణిబెక

ధాత్రీశ్వరుండెట్టి ధర్మాత్ముఁడోరి- పెద్దలపాదముచూచి పిలిపించెవారి- వద్దికి చేరి బహువందనములిచ్చు - కవులచేవచ్చిన కార్యంబులెల్ల- వివరించివిని చాల వినయంబులిచ్చు- భూసురకోటులపూజించివారి - యాశీర్వాదంబు లానందమునువడసి - అబ్బబ్బయనవచ్చు నైశ్వర్యమందు - గొబ్బునను మార్తాండకులవంశజుండు- అధికమానతఁడు నీ యవనీశులకు- విధియట్లు నిర్మించె పదిలముగనితను-నంత చెప్పిన వాడ నివ్వఁడు నీకు- యింతశృంగారంబు యెక్కడజూడ-అటువంటి సంపదగల రాజసంబు-తటుకున వర్ణించ ధాత తరమకాదె.

గీ. భళిరభళిర యిట్టి వసుమతీపతియునాకు, సన్నుతనిపించె యితనితోసాటి ధరలో, వెతకినను లేదు ముందు నేవినగ లేదు, సకలధర్మాదులను తాను సాహసుండు.

మనుజ-వ. వినవయ్య ఇదిచాలు తర్వాత నుచ్చటజెప్పవో యయ్య.

ప్రధాని దర్వు - ఆదితాళం.

అదిగో వచ్చెను రాజు వేగ - భేరీలమ్రోత నదుగో వచ్చెను- వినుభాగ ముదమున సుదతులు ముసిముసినవ్వుతో వదలక నాట్యము వరుసతోసల్పగ॥ అది॥ పంచరంగుల తేరు నెక్కి- నవమోహమై పంచ బాణుని తేజముదక్కి- మించి మించి పసిడంచుశాలువ దులకించగాను సవరించుచువేగ॥ అది॥ ఘల్లు ఘల్లుమని గెజ్జలు మ్రోయ యిరుప్రక్కలందు పల్లవించుచు చౌరీలుమెరయ- మల్లెమొల్లాలును జల్లుచు భామిను లెల్లనుగూడి విలసిల్లగొల్వగ॥ అ॥ ఆణిముత్యంబులహారములును కేయూరంబులును రాణించుచుండు - పతకంబులును వీణపాణు లలివేణులు చాలగ జాణతనంబున సరిగమబాడగ॥ అ॥ వరచుక్కపురినివాసునిదలచి మదిలోనబూని- ధరలోన జనులందరిని బ్రోచి భూరిధీరు డలరారి సంపద లీన్నరి పుత్రులఁగోరుచువేగ॥ అది॥

అశ్వపతిరాజు రాకడ.

క. శ్రీరమణీమణిలోలుని, నారదసనకాదిమౌని సత్ప్రని జనసం, చారుని మురసంహారుని, ధారుణిశ్రీచుక్కాపురి ధామునిదలతుఁ.

దరువు - ఆదితాళము.

వరయశ్వపతివచ్చెను దశదిక్కులు వర్ధిల్ల పెంపొందెను - ధరణిలో జనులను ధర్మముతోడుత పరిపాలన జేసి ప్రస్తుతి జేకొని॥ వర॥ కనకాంబరంబులును దేహంబునందు కదలి విలసిల్లగాను - ఘనమైనరథములు గజతురగంబులు వినయంబు తోడుత వెంటననువగా॥ వ॥ దండ

నాథులుగొల్వగాకాహళభేరీతప్పెటలును మ్రోయగా - మెండునిశానీలు మేలైనబరిసెలు నిండినసేనలఝుండలెగయుగను॥ వర॥ శ్వేతఛత్రంబులు ను తోరణములు ఖ్యాతిగ మెరయంగను - నారీమణులుగూడి నాట్యము సలిపియు దాతవీవనిమముదయసేయుమనగాను॥ వర॥ యిలచుక్కాపురి వాసుని సమ్మతమూన తలచి చిత్తమునబూని- తెలివైన మకుటాము దీప్తులువెలుగగ వరుదుగ తేరెక్కి నవమోహనాంగుండు॥ వరయశ్వపతి వచ్చె॥

అశ్వపతిరాజు రాకడ.

ప్రధాని-క॥ ఓరాజరత్నమానీ!రాజసమివుడు జూపి నేరుపుతోడన్।
గోరాజవైభవుడవై । రారాజులుజూచి పొగడ రచ్చకురమ్మీ॥

రాజు-మ. వినుమీమంత్రికులాబ్ధిచంద్రనభలోవిస్తార కీర్తిన్మహా।
జనముల్గొల్వగ తేజరిల్లసిరులం జెన్నొందనావార్తనీ। కనుకూలంబుగ
విన్నవింతు మరిమాయావాదులంద్రుంచిమే। దినిపాలించియుభూరిశౌర్య
ముతోసాధింతు ధరానాథులన్.

తెరవెళ్లేదరువు - ఆదితాళము.

రాజా అశ్వపతిరాజా రాజమహారాజ కంఠీరవ భూజననుతుడను పుణ్యాసంచారుడ॥ రాజా॥ శూరా కనకాద్రిసమధీర - చారుముత్యాము లహారములాదిగ కోరుచుభూషణ కోటిధరించిన॥ రా॥ జాణా - సుజన సంత్రాణ- బాణాసన బహుభుజంబులు రాణించగను జనరక్షణ చేసెద॥ రాజా॥ లోలా-ఆశ్రితజనపాల - మేలుమేలుమనజాన కిరీటము చాలగమెరసెను నాసాటివారెవ్వరు॥ రాజా॥ ఈశా-దుర్జనవినాశ-వాసిగచుక్కాపురివాసునినమ్మియు- భాసురముగభూమిపాలన జేసెద॥ రా॥

ప్రధాని-శా॥ రాజేంద్రాంచితభూప నీదుమహిమల్ రాజ్యంబు నీనామముల్। నీజన్మంబునుకీర్తిప్రజ్ఞసిరియుల్ నీతల్లిదండ్రాదులన్। రాజిల్లంగను జెప్పి భూమిజనులన్ రక్షించునేనిప్పుడున్।పూజల్ సేసెదచిత్తగించివినుడీ పూర్ణాబ్జ పత్రాననా॥

రాజు-మ॥ వరమద్రేశుడభూరిబాహుబలుడ న్వారాశిగంభీరుడన్। నరనాథాధిపుడన్ సుకీర్తిపరుడన్ నారాయణస్వామినే। చిరకాలంబులయందుపుత్రులకునై చిత్తంబులో గొల్చియున్। ధరణీపాలనజేసి సంతసిలి సంతానంబు నేగోరితిన్॥

దరువు - అటతాళము.

వరయశ్వపతినిరా వరుసతోవినరోరి ద్వారపాల - నేనీ - ధరయెల్లపాలించి దనరిసుఖించితి॥ ద్వార॥ భార్యమాళవి నాకు నతిభక్తిగలదుర॥ద్వా॥ యెప్పుడార్యులపదమూల అతిభక్తిపూజింతు॥ ద్వా॥ శరణుశరణ్యుడరా జగదేకశూరుడ॥ ద్వా॥ దేవునికరుణించుమనుచునుఘనముగ వేడితి॥ ద్వా॥ మద్రదేశంబును మహాకాంతిగలదుర॥ ద్వా॥ పెక్కుభద్రంబుచేకొనిపాలించెదనుర॥ ద్వా॥ ధరణిచుక్కాపురిధామునికరుణతో॥ ద్వార॥ చిన్నరుచితగాగల్గెర జెప్పనేలను నీకు॥ ద్వార॥

ప్ర-గీ॥ ఇట్లుజెప్పితె యీజనులకెట్లుతెలుసు। తేటతెల్విగబల్కుడితీవ్రపడక। సత్యవంతుడవనిచాలసన్నుతించి।అడిగితినినీదువార్తనాకానతివ్వుడి॥

రా-ద్వి॥ అనువొందగానన్నునడిగితివినీవు-కనుకనునాపూర్వ కథవినిపింతు - భద్రంబుతోనాదు పలుకులువినుమా - మద్రదేశముమాదిమహాకాంతినుండు- అశ్వపతినాపేరు నవనిపైచాల - శాశ్వతంబుగ కీర్తినవరించినాను - బలము చాతుర్యంబు పరమకళయందు - తలపగ లేనట్టిధర్మంబునందు- ధీరతయందును కీర్తిశూరత్వమందు - రారాజులిలలోనరారుమాసాటి-వితరణయందు సద్వినయుండనోరి- మతితప్పలేకను మరియొక్కమాట-పతికాదుమాళవి సహితుండనయ్య - సుతులు లేరనిచాల శోకింపుచుండి-యతివలె పద్దెనిమిదేండ్లు ధరయందు- అతిభక్తితోతపమాచరించుచును-అనిశంబులేక నేనాశక్తితోను-విశదంబుగాను సావిత్రిగొల్చితని - యాదేవి ప్రత్యక్షమయ్యి నాకనియె-ఆదరించితి నీవు వరమడుగుమనగా-తడవునేయక సుతుల దయచేయుమనిన - కొడుకుగాదని చిన్నికూతుర నిచ్చె॥

ప్రధాని-న. ఓ మహారాజ రాజవంశోద్భవా మీరు కుమాళ్ళ గూర్చి సావిత్రియనేదేవిని పదునెనిమిదేండ్లు తపస్సుచేసి కొనియాడితే ఆదేవి ప్రత్యక్షమై కుమారుని యివ్వక కుమార్తెను యిచ్చుట కేమికారణమో చెప్పు మీరాజా.

రాజు సీసార్థములు.

సుందరాంగుడ నన్ను సొంపుతో నడిగితి వేమని చెప్పుదు యిట్టిమాట-నానోముఫలమే మొ నాకేమిదోచదు నిప్పుడా ముచ్చట కేమి సేతు- వినరోరిచెప్పెద మనసుంచియీమాట నొకనాడు నామనసుకూహాదోచె- అదియెట్టిదనగను యువనిలోనరులకు। ధనముండి యేమి సేయునుతలితండ్రి బాంధవజనముండి యేమి సేయను ఘనమైన రాజ్యసంపద గలిగినగాని యేమితనకుగతియైన చిన్నితనయులు లేనిదెంత-ధన। సుతులు లేనిదితనకు గతిలేదుయనిచాల తొందరగలిగినే తూర్ణముగను - సావిత్రిని వేడి సన్నుతించి తెవచ్చి తనయుడుగాడని తనయనిచ్చె - సుతునికృప సేయుమనిసొగసుతో వేడితే నాదైవతంబు నాకనియెనిట్లు - గుణవంతుడా మళ్ళికోరెద వెందుకుతొలుతానె విధికి తెల్పితి నీముచ్చటంత తెల్పి సంతానమడిగితి - జలజాసనుడునాకుజెప్పె కన్యకాని పలుమారుఅడిగినాను పలికెనిశ్చయముగాను - తొలుతానె। తరువాత నూర్గురు తనయులుగల్గేరు యిప్పుడే కన్యను యివ్వమనియె-కనుక నేనీకు యీకన్యకనిచ్చితి సావిత్రియనే పేరు చాటుమనుచు - యీవిధంబున జెప్పియెంతయు నిల్వక గుప్తయైపాయె నాకు జలజాక్షి యికయేమి సేతుననియె నందునిల్వక - చింతిల్లిగృహము చేరితి। నాప్రాణనాయకి చెంతజేరి తెల్పితి - మంతనంబునపత్ని మరిమరి చింతచేసి కొంతకాలముగడిపి కోరుచునుండే మదిలో - చింతిల్లి గృహము చేరితి। మరికొన్ని దినములు మదిగోరుచుండంగ జనన మొందెను సాధుజనులు పొగడ-సావిత్రిదేవి ప్రసాదంబుగనుక సావిత్రియని పేరు చాటినాము - సురసిద్ధసాధ్యాది సుదతులకన్నను చక్కదనమాను ఈసన్నుతాంగి - యిటువంటితనయకు యింపైనపురుషుడు దొరకితెచాల సరతును నేనెక్కడాని సరగున వెతకి చూతును-ధరణిచుక్కాపురి ధాముని కరుణచేత నిరుపమ తేజుడై వరుడు నాతనయకిపుడు-దొరకితే।

ప్ర-గీ। రాజరవి తేజ మహారాజ రాజనీదు। ముచ్చటలు విన్నమొదలుగా మోదమాయె। గానియిపుడేమి పని సేయబూనినారొ। తెలియజెప్పడి రణరంగధీర నాతో।

రాజునకు మంత్రికి సంవాదము - ఆదితాళము.



రాజు॥ మంత్రివర్య వినుమా - మమ్ముల మానసమున గనుమా - మంత్రినయ్య బహుమంత్రము నామర్మమడుగ దగున॥

మం॥ రాజరాజ గనుమా - కోపము రానియ్యక వినుమా - తేజవంతుడవు కోరినముచ్చట తెలియచెప్పవలెను॥

రాజు॥ చిన్నకూతురకును - వయసు వున్నాదెక్కడాను - దిన్నగభటులను దేశములోపల త్రిప్పదోలవలెను॥

మం॥ అట్లుగాదు వినుమా - కూతురు నడుగవలయు పిలువుమా - యెట్లున్నదో ఆమెచిత్తము యెరిగి సేయవలెను॥

రాజు॥ నవమోహనమైన కూతురి నడిగి సేయదగునా - అవుననగను బలుదేశము వెదకి నేనల్లుని దెచ్చెదను॥

మం॥ పొలతిసమ్మతిగను లగ్నము పూనిసేయవలెను - సలలితముగ స్త్రీసమ్మతి జగములో చాలగలదు వినుమా॥

రాజు॥ మొదలుబ్రాహ్మణులను పిలిచి ముజ్జగమందునను - పదపడివెతుకదోలినాక శశివదన నడుగవలెను॥

మం॥ ఆలాగైతేనుమంచిది అవనిదేవతలాను - బాలామణికి తగినచక్కని పతినిచూడ బంపు॥

రాజు॥ వరచుక్కాపురి నివాసుని వదలక మదిబూని - మరువక బుద్ధిమంతుల బ్రాహ్మణుల సరగున దోలించు॥

ప్రధాని-క॥ తొందరపడబోకుమియా। సుందరిసావిత్రి తనదుసొబగు శ్రీలక। అందముగ గూడుకొనిత్తా। నింపులకునురాదలంచె యినవను తేజా॥ రాజు-వ. ఓమంత్రివర్యా నామాటకు మారుబల్కుచు కార్యహానిమాటలు బలికితే నిన్ను శిక్ష జేసెదను.

మం-వ. ఓరాజవర్యా మాటిమాటికి తీక్షణోక్తులు వల్కుచు వంచన జేసితివేని నీసన్నిధానమందు వుండనోవను వినుము భూపాలా.

వ. ఇవ్విధంబున ప్రధాని అచట నిల్వకపోయినపిదప రాజు మగుడి యేరీతి నూరడించు చున్నాడు.

రాజు దరువు - ఆది.

నన్నుమన్నించుమంత్రివర్య-నీకన్న వేరేవున్నా రెవ్వరుమేరుధైర్య-చిన్నబోకుమీధన్యుడనీవు - నిన్నువిడిచినేనిమిషాముతాళను॥నన్ను॥ పాపామింతేమిజేసితినాకు - నామీదయింతకోపామిప్పుడు సేయబోకు-వోపలేనేనొంటిగనుండగ కాపాడుమి నాకన్నులానసుమ్మి॥నన్ను॥ మారాసుందరాకారూడవు - నామదికిచాల దీరతిచ్చియు జెప్పెదావు - చారుచుక్కపురీ స్వామిసాక్షిగా - కూరిమితో జతగూడియుందామిక॥ నన్ను॥

గీ॥ అడుగపనియేమి రావోయి అవనియందు। నీవులేనిదిక్షణమైన నిలువజాల। సరసకవిగాయకులతోటి సభలు గూర్చి।సంతసింపుచు నుండాము సార్వదినము॥

ప్ర-గీ॥ ఏలనోయయ్య సమ్మతించ లేక నేడు। నీదుగుణమెల్ల దెలిసెను నీకునాతో। కారణంబేమిపోవయ్య ఘనముగాను। రాజ్యమేలుచు నుండుమి రమణతోడ॥

రా-గీ॥ ఏమిజేసితంచు యింతకోపమునీకు। వచ్చుటేమి చెప్పవలయు నిపుడు। మంత్రివర్యయింత మంకుజేయుటనీకు। తగదు రమ్మిచాల దయదలంచి॥

వ. ఈరీతి రాజు వేడుకొనగా దయాళుడై సభ జేయు మని బిలిచెనెటువలెను. దరువు - అటతాళము.

సంతసిల్లుచు లేవుమి మంత్రులగూడి సభ జేసి కూర్చుండుమి-వింతాగ బ్రాహ్మలవే వేగమె నీదుచెంతాకురావించు సెలవిచ్చుటకునయ్యా॥ బలువైనవస్త్రములు కుండలములు పసడైనహారములు కలికితురాయిఖచితివహా మకుటాము - వెలలేని కేయూరములు ధరియించియు॥ సం॥ కవిగాయకాదులను చక్కనిభూమి గంధర్వయువతులాను - అవిరళముగ వారి నందరిరావింతు నవరత్నపీఠంబు నయముతో నెక్కగ॥ సం॥ భేరీ

కాహాళములు తమ్మటలూను భోరున్రమోయంగను చారుచుక్కాపురి నారసింహుని వేడి వారకబ్రాహ్మణ వరులబిలిపింతు॥ సంత॥

వ. ఇవ్విధంబున రాజును వేడుకొనగా సంతోషాబ్ధినిం దేలి కవి గాయకాద్యష్ట ప్రధానులతో సభ జేసి కూర్చుండుమనెడి ప్రధానితో నేమను చున్నాడు,

సీ. మంత్రివర్యనాదు మాటమదినుంచుము నాచిన్ని సావిత్రి నాతిమ ణికి।యావనప్రాప్తమాయెను యేమిసేతును వసుధయందున తగినవరుని కొరకు। అవనిదేవతల నాయాజ్ఞతో బిలిపించి రూపయావన శౌర్య రూఢిమెరయు। పురుషుని వెతుక భూమిపై దోలించు ఆలస్యమేలనా యాజ్ఞనుమ్మి। పరగపదిరెండుదివము లేర్పాటు చేసి। తర్వాగ రమ్మని చెప్పుమా ధన్యులకును। రమణతో జనులెల్ల రమ్యు మొంది। సరే ననగ పెండ్లిజేతాము సత్వరముగ॥

ప్ర - గీ॥ తాళు తాళుమయ్యా తనరుచు సావిత్రి। మతముదెలిసి కొనుట మంచిబుద్ధి। గనుక నీదు చిన్నికన్యను రావించి। వచ్చినాక దోల వలయు సుమ్మీ॥

వ. అనిన సావిత్రిని పిలువనంపగ వచ్చె నెటులనెను,

సావిత్రి రాకడ.

శా॥ శ్రీలక్ష్మీపయజాత తీక్ష్ణకరుణీ శ్రీకాంతు తేజాంగునిన్
ఫాలాక్షాది సురార్చితాంఘ్రి యుగళు వృష్ణిధ్వజున్ శౌరినిన్
శైలారాతి నరప్రకాంతసఖునిన్ శేషేంద్ర పర్యంకునిన్
వాలాయంబున చుక్కాపురీనృహరినిన్ వర్ణించి నేమ్రొక్కెదన్॥

దరువు - అటతాళము.

శ్రీరమేశా సింధునివాసా-శ్రీనారసింహా। హేమార జనక మం జులభాషా-శ్రీనార। భక్తవేషాధర్మనుభూషా-శ్రీనా। హేముక్తిదాయక మునికులపోషా-శ్రీనా। మీనరూపనిహారప్రదీపా- శ్రీనా। హేదీన పోషా దివ్యస్వరూప-శ్రీనా। దాసపోష దానవనాశ-శ్రీనా। హేభాసురచక్ర పురివాసా-శ్రీనారసింహా।

చె-క। శశివదన నీవు యెవ్వరో । పసిడియపల్లకిలో రాను పనియేమి యిపుడు
విశదంబుతో డసీదగు। కుశలంబుగ జెప్పవమ్మ కోరుచు విందుగ।
సా-గీ। అమ్మరో వినవె సంతోష మాయెగాన । సరసముగ నేను
తెరవెల్లి సభలోనిలిచి। ధరను జనసమ్మతముగాను త్వరగనాదు । చరిత
మెల్లను జెప్పుదు చిత్రముగను।

దరువు - ఆదితాళము.

మిత్రినే చెలిసావిత్రినే చిత్రమైన పద్మనేత్రిని - కోమలగాత్రిరో వినుచిన్నికన్యను వో చెలి। మి। వనితానె జగజ్జన వినుతానె - అనుపమ మగురా యంచల కెవ్వాడు ఘనముగ నృత్యము గరపుదునే చెలి। మి। కొమ్మనే బంగారు బొమ్మనే అతివరో వినగదె ఆణిముత్యముల సొమ్ములు ధరియించె మిత్రినే వో చెలి। మి। మగువా నే కోమలి చిగురుల-నగగలిగిన సురవనితకన్నను- బిగిగలదాననుప్రేమతో వినగదె।మి। బాలనే సుగుణ జాలనే-చాలగ చక్రపురిస్వామిని బంగారుపూలతో నిత్యము పూజలు చేసెటి। మిత్రి।

చె-వ. ఓజగన్మిత్రీ విశాలనేత్రీ యీకథయొక్క కథాభావము యే దైవతార్పణముగ యెవరు రచించినారే కొమ్మా.

సా-క। ధరచక్రపురమందున। స్థిరముగ నెలకొన్న నారసింహుని కరుణగ । నరసింహదాసు జెప్పెను । అరుదుగ సావిత్రి పరిణయంబును వినుమా।

చె-ఉ। ఓనవమోహనాంగి చెలువొప్పెను నామది నిన్ను జూచినగ
మానక నీదు నామ మ.మానము లేకను తల్లిదండ్రినీ
స్థానము దాతదైవమును చానలగూడుక వచ్చు టేమొకో
మానస ముల్లసిల్లగను నాకును జెప్పుమి సన్నుతింతునే।

సావిత్రి - ద్విపద.

అంగనవినవె నన్నడిగినతీరు - పొంగుచు జెప్పెదా పూర్వకథనీకు
నాతల్లిమాళవి నవమోహనాంగి - నాతండ్రియశ్వపతి నరనాథులంద

వరమద్రదేశంబు వసతినాకిపుడు - నరసింహమూర్తియు నాదేవుడమ్మ
ఒకనాడు నాతండ్రి పుర్వీతలమందు - అకలంకచిత్తుడయిఅతిమోదమునను
సావిత్రినీవేడి సన్నుతుల్ చేయ - యాదేవికృప నన్ను ధీరుండు గనియె
ఈరీతిజన్మించి తింక వినవమ్మ - పేరుసావిత్రియని పిలిచిరే నన్ను
సొబగగుపొలతులసోగనుతో గూడి - నాపయినిదయగల్గు నాతండ్రికడకు
వచ్చితినేచెలి వసుధపయి నన్ను - వచ్చవిల్తునిచేతిబాణమో యనగ.

చెలి-వ. ఓయమ్మా నీవు యేప్రకారంబుగా వచ్చినావో యేరీతి పోగలవో చెప్పవే రమణి.

సావిత్రి దరువు-జంపెతాళము.

ఇంతివినవె నాదు ముచ్చటంత నీకుదెల్పెదా - పంతమేలనాదు తండ్రిచెంతకిపుడు బోయ్యెదా॥ఇం॥ బాలవినవె తుమ్మెదలనుబోలు కురులు జారగా - మేలిమైన చెక్కుల ముత్యాలసరులు గదలగా - సన్నమైన సింహమధ్యమున్నదా లేదా యనంగ॥ ఇం॥ పరగమణులు భూషణములు మెరసి కాంతులీనగా - గురు కుచంబులందు కస్తురి ఘుమఘుమంచు మెరయగా॥ఇం॥ నుదటతిలక మమర దీర్చి నోట విడియమేయుచూ-వదల కాను చుక్కపురి నివాసునెపుడు దలచుచూ॥ ఇం॥

సా-గీ. చెలియరో వినవె నాతండ్రి చెంతకిపుడు, పోయ్యెదనునన్ను జూచి యాపుడమి రేడు, సంతసిల్లుచు మదిలోన సార్వదినను, కూతు రని నన్ను దయజేసు కొదువ లేదే.

చె-వ. ఓనారీరత్నమ పోదాముపదవే చంద్రముఖా.

సా-సీ. రారమ్మసఖు లంతరంగము ల్వెలసిల్ల పుడమి నేతనుజూడ బోద మిపుడు, బంగారు జల్తారు పయ్యెదలునుజార అలినీలవేణి యల్లాడగాను, వస్త్రుపంబగు చనుగవలమీద హారముల్ కుందమ్ములతోడి కొమ రుమిగుల, చెంగల్వదట్టిల చిందులు ద్రొక్కుచు వీణ లందుచు మంద యానములతో, యిటుల మనమంతగూడి ధరణీశుకడకు, పోదమనిచాల నాకిపుడుబుద్ధిబుట్టె, గానబంగారుపతకముల్ గదలిమెరయ,త్వరగపోదాము లెండి యాధన్యు జూడ. వ. ఈరీతి చెలులం గూడుకొని తండ్రిసన్ని ధికిం బోయి దండప్రణామంబులు జేసి నెటువలెను.

సావిత్రిదరువు - అటతాళము.

దండమూ పత్యాబ్ధిచంద్రమా- నాయన్న నీకు॥ దండ॥ కోరికతో నీదండాకువచ్చితినిదుగో-నిండుప్రేమతోడుతాను,నిల్వక నన్నెత్తుకొమ్మా॥ దండ॥ ఆటలునేనాడివచ్చితి-నామదికిప్రేమనాట నిన్నుచూడవచ్చితి- బో

టులతోఁగూడిపువ్వులతోటలోనే- నాటలాడి నీటుగుల్కఁగాను - బంగారు శాటిగదలా వచ్చితినిదుగో॥ దం॥ చారుచుక్కాపురి నివాసుని మదిలోన బూని-భాగుణి విలసిల్లుచుంటిని కూరిమితో నీకు నేను కూఁతురనై నందు కిపుడు-వారకబోటుల కూడివచ్చితి నాయన్ననీకు॥ దండమూ॥

రా-క. ననుగన్నతల్లి రాగదె, కనులను నానందజలము కారఁగ దొడఁగెన్, వనజారిముఖిరో వినునీ, కనుకూలుం డయినపతిని యరయఁగ బంతున్.

రాజు దరువు-ఆదితాళము.

రావె నాకన్నతల్లి రావెనారత్నమా - రావెనాబాలికామణి రావె నాచంద్రమా॥ రావె॥ నినుజూచినంత మనము నీరయిపారునె - కనకాంగినీతో సరిగావనితలు లేరు॥ రావె॥ నీరూపు నీదుసొగసు నీముఖకాంతితో లేరు-యీధరలోసాటి లెక్కించిచూచిన-రావె. యేమిసేతునీకు యెవరిని దెత్తునే-యీమహియందు రాజుల వెదకదోలించెద॥ రా॥ పుడమిలోపల నీకుదగినపురుషుడు దొరికితె - తడవుసేయక నే నాధున్యానిదెచ్చెద॥ రా॥ నీకు పంతమేలా నీరజలోచన - రాకుమారినీవిపుడు రంజిల్లుచుండావె॥ రా॥ శ్రీవసుధాచుక్కాపురివాసునిసాక్షిగ వసుధాధిపతినీకు వరునిగా దెచ్చెదా॥ రావె॥

వ. ఈరీతి నానందంబున గారవించి చెక్కిలి ముద్దాడి శిరంబు మూర్కొని దగినపురుషుని తేగల నని ప్రియభాషలచే బుజ్జగించి అంతఃపురంబున కనిపి యున్నంత.

ద్యుమత్సేనుడు భార్యాపుత్రులతో రాకడ.

ఉ. శ్రీతరుణీశ పాపహర శ్వేతముఖధ్వజ దానవాంతకా, ధాతభవానిహృద్వరసుధాశవరాజనుతాంఘ్రిపుష్కరా, భూతగణేశ దంతినుత పూర్వదిగేశ తనూజమిత్రభూ,దాతవెనీవె చుక్కపురిధామ రమానరసింహ ప్రొమొక్కెదన్.

దరువు - అటతాళము.

సకలజీవకోటి సంచారదేవ - శ్రీనారసింహా-దేవ - అకలంకమైనట్టి అణుమాత్రరూప-శ్రీనార॥ మూడుమూర్తులకాదిమూలమైన దేవ - నార॥ నీదుజాడ తెలియ లేరు త్వాన్నితలమందున - నార॥ జననమరణస్థితి సేయనేర్పరివయ్యా-నార॥ కోటిదినమణి రూపుతో తేజరిల్లెటిదేవ- నా॥ పదునాల్గు భువనములు ఉదరమున గలదేవ - నార॥ ప్రాణపద మైనజనులను పాలించెదొరనీవె-నారసిం॥ సుజనవందితుడవై చుక్కాపురంబున - నార॥ చాలవిజయము చేకొని విలసిల్లనిలిచిన-నారసింహా॥

ప్రధాని - క. ఎవరయ్యా మీరు రాజులు, కవగూడియు యిందు

రాను కారణమేమో, భువిజనులు బొగడుచుండగ, సవినయముగ తెరనువెళ్ళి సరగున జెపుడీ.

తెరవెళ్ళేదరువు - ఆదితాళము.

నేనే భాస్కరతేజుడను నా పేరు ద్యుమత్సేనుడందురు జెప్పెదాను. దీనత్వంబున దేశామువిడిచియు కానసంబునకు కదలివచ్చితి। నేనే। మారానుందారాకారూడను ధరజనులానెల్ల నేరుపుతోడ బ్రోచినను ధీరతతో నిలిచియు పోరున వదలక శూరత్వంబును జూపెటివాడను। నేనే। చారుభూషణములుచేసి నేను జల్తారుగలబంగారువస్త్రములుదాల్చితి నేను. భూరిశత్రువులాను మీారగెల్చి రణభేరివేసి ఘనబింకమణంచేటి। నే। నాదుపుత్రుడుసత్యవ్రతుడు భూతలమునందు సాధుసజ్జనుల బ్రోచేఘనుడు - మేదినిగల మెలతలమించియు సాధుగనిలిచినపణతి నాభార్య। నేనే। ధరణిశ్రీచుక్కాపుర వరముననునివసించిన లక్ష్మీనరసింహస్వామిని మురిపంబున నమరువక తలచియు మనుజులనందరి కరుణతో నేలియు గణుతికెక్కిన। నే।

ప్రధాని-గీ. అవును నీముచ్చటలు సమ్మతాయె గాని, అంధుడవు నీవురాజ్యమిా యవనియందు, యెట్లు జేసితో కీర్తి నీకెట్లు గలిగె, తెలియబల్కుమి నాతోడ ధీరముగను.

ద్యుమత్సేనుని ద్విపద.

ధన్యుడను వినవయ్య తగజెప్పెదాను - అప్పత లేక నే నంధుడానయ్య
పుట్టితిజనులు పెంపొందుచునుండ - దిట్టముగ నేద్యుమత్సేను డనుపేర
అంధుడనయ్యుండి యవని పాలించి - సందేహ మనిపించి సరసజ్ఞులైన
మంత్రులచేత నిమహీని పాలించి - తంత్రంబుతో రాజధానిసాధించి
సకలసుఖములతోడ సంతోష మొంది - ప్రకటితంబుగ కీర్తిప్రజ్ఞుడానైతి
శత్రులుయుద్ధంబు జేసియునాదు - పుత్రునినన్నునా పొలతిమువ్వురను
వెళ్లగొట్టించిరీ వినయంబులేక - మళ్ళిచూడక మేము మదిచాలగుంది
రాజ్యహీనులమైపూజ్యంబు లేక - వనభూములనుమేముచరియింతుమికను
సాధుజనులమై వేడ్కతో యిపుడు - ధరణిచుక్కాపురి ధామునివలచి.

ప్రధాని-వ. ఓమహారాజా! మంత్రులచేతి రాజ్యమేలించి కీర్తిసాధించి యుండుటలో శత్రువులు వెళ్ళగొట్టుట కేమికారణమో చెప్పుమి.

ద్యుమత్సేనుని-గీ. దైవయోగంబునంజేసి ధరలొబుట్టి, నంధుడనైపుట్టి యెనతశయిల్లి, మంత్రులతోరాజ్య మేలించి మహిని చాల, యశము గైకొంటిరా పెక్కు యెండ్లనుండ.

ప్ర-వ. అయితే సరేకాని తరువాత ముచ్చటచెప్పుమి రాజవర్యా.

దృ్యమత్సేనుని దరువు - ఆదితాళము.

వినుమీ వినుపింతునుకదర నావార్తసేకు॥ విను॥ అనువుగనే ముందవనిపాలించియు - ఘనముగసౌఖ్యంబును - వడసితిరా॥విను॥ పిదపశత్రువులువచ్చిరి జూదంబునాతో మొదలుబెట్టియు నాడిరి - అదినమ్మియునేనాడుచునుండ మదమునగెల్చి మిమ్ములనోడించిరి॥ విను॥ అవుడు యుద్ధంబుజేసి నారాజ్యమంత చతురుడనయ్యువోడితి - కపటవాదులీకర్మము జేసిరి వుపము లేక నేనూరువిడిచితి॥ విను॥ మనసులోఖేదామొందక శ్రీచక్కాపురి వనజనాభునినమ్మితి-తనయుడు నేనీ తరుణిముగ్గురము మునులవలెను యీవనములో నుండేము॥ విను॥

ప్రధాని-గీ. అయ్యెమో యింతయేమి అన్యాయమయ్య, సత్యవంతులు మీరు యీజగతిలోన, కష్టపడనేల మా రాజు గలడు రమ్ము, పోవకర్తను జేసు యేప్రొద్దు మిమ్ము.

దృ్యమ-క. మాచిత్తచోర గిరిధర, స్వాచిత్తముతోడబ్రోవుసన్నుతిచేతుః, వోచిత్తజారివందిత, మీచిత్తము యెటులనైన నేలున్నృసింహా.

దరువు - ఆదితాళము.

ఏలవత్తునేను సుఖమింకేలనాకు విను - మేలగురాజ్యము మేదినివైరులపాలుజేసియు పరవానింటికి॥ ఏల॥ రాజరాజునై నేటికి రాజ్యహీనులమై - తేజము లేకను దీనత్వంబున యీజనపతికడ కేమనివత్తును-మొదలే అంధుడను దేశము వదలివచ్చినాను- పదపడినావిధిపగవాడాయె యెదురనడచియు యేమనివత్తును॥ ఏల॥ అతివ నాదుభార్య సత్యవతుడు సుతుడు-ధైర్యయుతులమై సోపతిమైముగ్గుర మతులిత మగు యీయడవిలోనుండక॥ ఏల॥ యిలను చక్కాపురివాసుని తలచెద మదిగోరి తలపడివైరుల దండనచేసియు బలము చూపియు పట్నము చేరెద॥ ఏల॥

ప్ర-గీ. వినుమి మహారాజ అట్లయితే వేగిరముగ, వనములోపల తపసులవద్దికిపుడు, పొందుదినచర్యగడపుచు నుండవలయు, సత్యసంపన్న నిన్నునే సన్నుతింతు.

వ. అని వారల సాగనంపియున్నంత నిటు రాజు యేమను చున్నాడు.

రా-మత్త. ఎంతజెప్పినగాని నీమది కింతదోచదు సుందరా, ఇంతలోపల బ్రాహ్మణోత్తము లిచ్చలో బిలిపించునా, మంతనంబున చింత గలిగెను మానియుండుట న్యాయమా, బంతులాడుచు నాదుకూతురు వ్రాయమై చ్చిటు వచ్చెను.

వ॰ అనిచెప్పగ ప్రధానిభటుల కాజ్ఞాపించగ వారలు మహావేగంబునం బోయి బిలిచిన బ్రాహ్మణోత్తములు వచ్చి రేటువలెను.

బ్రాహ్మణుల రాకడ దరువు - ఆదితాళము.

పస్సారమతయ యల్లంభట్లు- వస్సారమరయ్యా వస్సారమయ్యా బంటువాడుతర్లి తర్లి పిలిచిబోయె॥ వ॥ తాగినంత నేతిబొట్లుపిడికిడేసిముద్దాపప్పు మీగడపెరుగ్గై తైతాగుతాగుమని పోస్సారమ॥ వ॥ శీరపూరీనంటన శేషంభట్లు పోచాడమ కోరికల్తో బోయిమనవారి నెల్లపిలువనంపు॥ వ॥ బారడేసిఆర్యమమ సన్నబియ్యంపొంగలమ పూరిపూరివారుగూడిపురికిపురికిపొత్తుచున్నారమ॥ వ॥ చన్నపంచకట్టెరాగి చెంబుజేత పెట్టుకొని తిన్నగాజుట్టాడగాను తెలియజెప్పిపూరికంత॥ వ॥ అంటువులునుతియ్యని పొనుగంటిశాఖమప్పడాలు యింటిలోవున్నట్టివారికి యివ్వరమ హూపాయీలు॥ వ॥ తొక్కులూరగాయ మంచి దోసకాయ పచ్చడమ చుక్కపూరివానునితోడు నిక్కముగరమ్మన్నాడమ॥ వస్సా॥

యల్లంభ- క॰ మనవాడు శ్రాద్ధమింటికి,తినబోయెను పిల్వనంపుతీవర పడక, పనిబడి వచ్చిన బంటును, అనుమానము లేక చెప్పుమని యడుగుదము.

వ॰ అనిన తిమ్మంబట్లు వచ్చినబంటువానితో నేమను చున్నాడు.

యాలలు - బ్రాహ్మ-బంటుసంవాదము.

బ్రా॰ ఎందుకానిపిల్వానంపె - యేమికార్యామానిచెప్పె-తొందరేల చెప్పవేమిర- ఓబంటువాడ, అందరాము వత్తామిప్పుడు.

బంటు॰ ఏమికార్యమాని నాకు - యెరుగజెప్పలేదోయయ్యా - కామకరమ్మన్నిచెప్పెను- ఓబాపనయ్యా, యేమిచింత లేదురావయ్యా.

బ్రా॰ రేపువచ్చేదాము పొమ్ము - కాపువాండ్ల లగ్నమున్నది - మాపటికి కాళీ వచ్చేము-ఓబంటువాడ, కోపామువద్దని చెప్పుము.

బంటు. వెఱ్ఱిబాపనయ్యలార - వేగిరముగ తర్లుడిపుడు - బిర్రు మాటలాడపోకండి-ఓబాపనయ్య, బుఱ్ఱలు పగులాగొట్టేను.

బ్రా॰ ఊరువిడిచిపొయ్యేదాము - వొక్కడైనవుండకుండ - కారుమాటలంటె కోపాము- ఓబంటువాడ, మీరిబల్కబోకుమిచ్చట.

బంటు॰ రాజుబిడ్డపెండ్లికయ్య - రమ్మని తోలించినాడు - తేజాముతోరండిపోదాము-ఓబాపనయ్య, పూజ్యము బాగయ్యానచ్చట.

బ్రా॰ అలాగైతే సంతోషము ఆలస్యమింకేలనయ్య-కాళ లేను నిజము చెప్పుమి-ఓబంటువాడ, చాలగా దడవేలజేసేవు.

బంటు. నిక్కమయ్యా రాజాయింటసిజముగానే లగ్నమౌను - చుక్కాపురిస్వామితోడయ్యా- ఓబాపనయ్యా, గ్రక్కునపోదాము రారయ్యా.

వ. ఇవ్విధంబున జెప్పగా బ్రాహ్మణులు సంతోషమగ్నులై రాజు సమీపంబునకుం బోయియున్నంత రాజుగారు అర్ఘ్యపాద్యాదివిధులపూజించి వుచితాసనాసీనులం జేసి యేమను చున్నాడు.

సీ. బ్రాహ్మణోత్తములారపనిజెప్పెదనుమీరు చిత్తగించివినుడిశీఘ్రమున
ను, నాచిన్నికూతురునలినాయతాక్షికి దగినట్టివరునిభూతలమునందు,
రాజతేవియుబలము రణరంగశౌర్యంబు రూపయౌవనమైన భూపవరు
ని, వెదకిజాడలుదీసి వేగిరమునరండిఘనమైనద్రవ్యంబు గలుగ జేతు,
భయముచేవెతకవస్తిరేనయముగలదు, లేకపోతేను క్షేత్రముల్నికులే
వు, నేటికెనిమిదిదినములు నిలిచె గాన, సరసమున వెదకి రారయ్యా
సత్వరముగ.

బ్రాహ్మణుల దరువు - ఆదితాళము.

ఆలాగాలాగే వస్తాము అవనినాథవినుమా- శీలము సంపద శౌర్యముగలిగిన బాలునిదెచ్చెదము - సంతోషముతోనుమమ్ముల సవరించుమి రాజ-ఇంతలోబాలుని వెదకిచూచి నీచెంతకు దెచ్చెదము-యీసమయంబుననుపోదము యిలపై వెతుకగను - వాసవనుతుడగు చుక్కాపురి నివాసునితోడయ్యా!

వ. అని మరియును తమలో తాము యేమని వితర్కించుచున్నారు.

వ. ఓయల్లంభట్లు వోయిరాజంభట్లు మనమైతే రాజుకెంతమాట యిచ్చితిమిగాని యేరాజ్యముయేభూమి గురుతుయేపట్నము యేరాజులు లేరయిరి దీనికి యేమి వుపాయము చెప్పుము శాస్త్రిలు రాజంభట్లు.

రాజంభట్లు - దరువు - జంపెతాళము.

ఏమిదోచదునాకు ఏమనిచెప్పుదు స్వామిదయనేకాని సమ్మతించరయ్యా! ఈయువనివేదాల వెంకుభొట్లకు-రాజచాయలునుగురుతు - మన జంటరమ్మనుమి రాజవంశము గురుతు - యీజగముజూచి తానెల్లజూచినాడు-మనమంత వెంకుభట్లను బిలిచి అడిగితె రణరంగధీరులౌరాజులను వలయునుమీన్నా!

వ. అనివెంకుభట్లను బిలుచుకొని సమస్తదేశంబులు దిరిగియెక్కడ గానక తాపలి మనస్కులై మగుడి వచ్చుచుండగా వనమధ్యంబున ముని పోలికలు గలిగియున్న ద్యుమత్సేనునిం గని యేమను చున్నారు.

బ్రా-క. ఎవరయ్యాయిట్టియడవిలో,రవితేజముగలదుశీవి రాజులువలెను, రవిరశమగురుషిపోల్కలు, సువిచారుడతెల్పుమిక భూసురులము వినుమా.

ద్యు-క.వినుసాళ్వదేశమునునా, తనయుడునామంబువినుసత్యవ్రతుడనగన్, వనితయు నాభార్యామణి,యును ద్యుమత్సేనుడేను యుర్వీశులముగన్.

గీ. రాజ్యమంతయు పరదేశరాజులకును,అప్పగించియుపచ్చితినడవిలోకి, దైవమిటునమ్ముతప్పజూచుటచేత, మునులమైయుంటిమిప్పుడీ వనమునందు.

వ. ఈరీతి చెప్పగా విని బ్రాహ్మణులుపిల్లవానియొక్కరూపకసౌందర్యాతిరేఖలం జూచి సరేయని మెచ్చి తలయూచి మరలినపిదప ద్యుమత్సేనుడు కొమారునితో నేమనుచున్నాడు.

గీ. వినుమునాముద్దులయ్య యీవనములోన, మునులసన్నిధికినిబోయి మోదమునను, శాస్త్రములు వేదములు ధనుశ్శాస్త్రమెల్ల, చదువుకొనిరమ్మినాపుత్ర జలజనేత్రా.

వ. అని చెప్పగా పితౄజ్ఞ గైకొని సత్యవ్రతుండు ఋషియాశ్రమంబున విద్యగరవుకొరకునై యున్నంత నట బ్రాహ్మణులు మహావేగంబునం బోయి రాజుతో నేమను చున్నారు.

బ్రా-క. మనుజేంద్ర మమ్ముగనుమిక, వినుజెప్పెద మొకటివార్త వినుమిప్పుడునీ, వనుకొన్నరీతిగానే, యనుపమసుందరుడునీకుఅల్లుడుదొరికెన్.

రాజు బ్రాహ్మణుల సంవాదం - అటతాళము.

రా॥ నీతిదప్పక నాతో నిజముగాగబల్కుడీ-విప్రవర్యా-మీరు-యేత్రోవబోయితి రెరిగించు డామాట-విప్రవర్యా॥

బ్రా॥ ధీరతతో ఛప్పన్న దేశాలు తిరిగితిమి - రాజవర్యా- ఎంతరారాజులయినాను మీకుసాటి-రాజవర్యా॥

రా॥ మఱియెక్కడనుదొరికెమారతేజుడుమీకు-విప్రవర్యా-అతనినిరుపమసౌందర్యనీతులు చెప్పుడీ-విప్రవర్యా॥

బ్రా॥ బలము కాంతికీర్తి ప్రజ్ఞయౌవనమందు - రాజవర్యా-బుద్ధితలచిలెక్కించగా ధాతవశము గాదు-రాజవర్యా.

రా॥ సరగుననాచిన్న సావిత్రికిదగిన-విప్రవర్యా-అట్టి వరుని పేరేమాని వర్ధిల్లు జగమందు-విప్రవర్యా॥

బ్రా॥ సత్యవంతుడుపేరు సమరాధికారుడు - రాజవర్యా - చాలా సత్యంబునడచూను సామాన్యు డనుకోకు - రాజవర్యా॥

రా॥ కన్నతల్లితండ్రులు వున్నారలేరయ్యా - విప్రవర్యా - వారు - యెన్నాగనుండేటి యేదేశ మెరుగించు - విప్రవర్యా॥

బ్రా॥ అది సాళ్వదేశంబు అంధరాజుతండ్రి - రాజవర్యా - బహు పదయుడును ద్యుమత్సేనుండనేపేరు - రాజవర్యా॥

రాజు॥ అంతమంచిదెగాని అంధుడెట్లాయెను - విప్రవర్యా - యికరం లేల నతనికి రాజ్యమున్నద లేదా - విప్రవర్యా॥

బ్రా॥ పరగరాజ్యమంత పగవానికర్పించి - రాజవర్యా - ధర చుక్కవురివరుని దలచి యడవి జేరే - రాజవర్యా॥

రాజు - గీ. రాజ్యహీనమెకాని నేత్రములు బోయె, అట్టిరాజుతో చుట్టరిక మేలనయ్యా, బుద్ధిసమ్మతించ దిక నాకు పుడమిలోన, యింక వెద కియు చూడండి యెవరి నయిన.

బ్రాహ్మణ - గీ. అంధుడయితేమి సేయు నీకవనియందు, యిట్టి పురుషుడు చూడగ యెందు లేదు, నీయదృష్టమువలన యానీతిపరుడు, దొరికె ననుకొమ్మి వాకరికి దొరకబోడు.

రాజు - వ. ఓబ్రాహ్మణులారా యిటువంటి బంధుత్వము మనను కిష్టంబుగాదు కావున మరియొకపిల్లవానిని చూచి రావలయు ననగా విప్రులు మగుడి తిరుగం జాలక సావిత్రిమనస్సు కరిగించవలె నని యోచించి త్వరగా సావిత్రివద్దికి వచ్చి యేమను చున్నారు.

బ్రాహ్మణ సావిత్రి సంవాదం - ఆటతాళము.

బ్రా॥ అమ్మరో వినవె నీయదృష్ట మేమందుమమ్మ - ముద్దుగుమ్మా॥
సా॥ ఏమివార్తలోకాని యెరిగించి చెప్పుమాయయ్యా - బాపనయ్యా॥
బ్రా॥ మాకు తేజముగలమగడు నీకు మంచిజోడు - దొరకినాడు॥
సా॥ ఏవూరు యేభూమి యేమి పేరు గిరిధైర్యా - విప్రవర్యా॥
బ్రా॥ సత్యవ్రతుడుపేరు సాళ్వదేశము గలవాడు - సొగసు కాడు॥
సా॥ ఎట్లువున్నాడో యిప్పుడే మాని నమ్ముదువాని - పన్నికాని॥
బ్రా॥ రారాజు లిలయందు రారునీమగనితోసాటి - వినవెబోటి॥
సా॥ అట్లయితె మంచిది యతనిగోరితిమదిలోన - నీదుయాన॥
బ్రా॥ నేనుజెప్పినమాట నీమదినిజమనుకొమ్మి - మాటనమ్మి॥
సా॥ నానోముఫలమేమో నాకేమిదోచదు యింత - సత్యవంత॥
బ్రా॥ నీవుచేసినపూజ నేటికి అనుభవమాయె - సమ్మతాయె॥

సా॥ ఇటువంటి పురుషుని యెన్నడు మాతండ్రి దెచ్చు- దయవచ్చు॥
బ్రా॥ యీచక్కానిపురుషు నెక్కాడనేజూడ లేదు- వినలేదు॥
సా॥ ఇలయందు చుక్కాపురీశునికి మ్రొక్కినాను- నమ్మినాను॥

బ్రాహ్మణ-గీ. చిరుత వినవమ్మ నీయొక్కవరునిరూపు, బలము యౌవనము కీర్తిప్రజలకాంతి, ధాత్రికైనను వర్ణింపతరముగాదు, నీ యదృష్టము మంచిది నీకు దొరికె. 7/33

సా-గీ. ఏమిసేతునేనుయెప్పుడు చూతును, చెప్పగానెమననుచంచలించె, దైవమిట్లు మమ్ము తగగూర్చినందుకు, నాదుతండ్రిదెవుడు లగ్నంబు నాకు జేయు. బ్రాహ్మణ-గీ. వనిత వినవమ్మనీతండ్రివద్దికిపుడు, సరగునను బోయివేడుమీసత్యవ్రతుడు, పురుషుడేకాని మఱియొక పురుషు నొల్ల, ననుచు బల్కుమి వద్దన్న నతని విడకు.

వ. అని చెప్పినంతలో తండ్రివద్దికి బోయి యేమను చున్నది.

క. దండము మద్రధరేశుడ, దండము లరికోటిగర్వదండిత నీకున్
దండము సింధుకృపాకర, దండము నాతండ్రి వేయిదండము లిదుగో.

రాజు-గీ. మళ్ళి వచ్చుటేమి మదికోర్కె సిద్ధించె, వరునికొఱకు వెతకవచ్చినారు, నీకు సమ్మతైన రాకొమారుని గోరు, గడియలోన దెత్తు కమలనేత్ర.

సా-క. ఓగంభీరసముద్రుడ, నేగోరనువరునిగోరుదెట్లు మనమునన్, సాగనుద్యుమత్సేనాత్మజు, నేగోరితి గాని పరుల నెమ్మది గోరన్.

రాజు - సావిత్రి సంవాదము - దరువు - అటతాళము.

రా॥ ఓతల్లి యతనిపై వోప్పాదు నీమనము - బాలికామణి-యితర నాథూల గోరుమి నాడేతెచ్చెద నీకు - బాలికామణీ॥

సా॥ అతడెందు కనవద్దు ఆమాట చెప్పుమి-రాజధీమణి-మమ్మ జతగూర్చిపుట్టించె సరసిజభవు డిలలో - రాజధీమణి॥

రా॥ అతనితండ్రి పుట్టు అంధుడై యున్నాడు - బాలికామణి- వారు యతివేషధరులయ్యు నడవిలో నున్నారు- బాలికామణీ॥

సా॥ రాజ్య ముండగయడవి రాజిల్లె నెందుకు-రాజధీమణి - యింత వ్యాజ్యమెందుకు వచ్చె వనములో చరియించ-రాజధీమణీ॥

రా॥ శత్రూలచేతను జగమెల్లా నోడిరి - బాలికామణి - యింత మాత్రాము దెలియాక మదికోరె దెందుకు-బాలికామణీ॥

సా॥ ఎట్లువుంటే నేమి యితరుల నేనొల్ల - రాజ - యెన్ని గట్లు విరిగినగాని కాంతుడె నా కతడు- రాజ॥

బ్రా॥ సత్యవంతుడుపేరు సమరాధికారుడు - రాజవర్యా - చాలా సత్యంబునడచూను సామాన్యుడనుకోకు- రాజవర్యా॥

రా॥ కన్నతల్లితండ్రూలు వున్నారలేరయ్యా - విప్రవర్యా - వారు- యెన్నాగనుండేటి యేదేశ మెరుగించు - విప్రవర్యా॥

బ్రా॥ అది సాళ్వదేశంబు అంధరాజుతండ్రి - రాజవర్యా- బహు సదయుడును ద్యుమత్సేనుండనేపేరు - రాజవర్యా॥

రాజు॥ అంతమంచిదెగాని అంధుడెట్లాయెను-విప్రవర్యా-యికరం తేల నతనికి రాజ్యమున్నద లేదా-విప్రవర్యా॥

బ్రా॥ పరగరాజ్యమంత పగవానికర్పించి - రాజవర్యా - ధర చుక్కపురివరుని దలచి యడవిజేరే-రాజవర్యా॥

రాజు-గీ. రాజ్యహీనమెకాని నేత్రములు బోయె, అట్టిరాజుతో చుట్టరిక మేలనయ్య, బుద్ధిసమ్మతించ దిక నాకు పుడమిలోన, యింకవెద కియు చూడండి యెవరి నయిన.

బ్రాహ్మణ-గీ. అంధుడయితేమి నేయు నీకవనియందు, యిట్టి పురుషుడు చూడగ యెందులేదు, నీయదృష్టమువలన యానీతిపరుడు, దొరికె ననుకొమ్ము వాకరికి దొరకబోడు.

రాజు-వ. ఓ బ్రాహ్మణులారా యిటువంటి బంధుత్వము మనను కిష్టంబుగాదు కావున మరియొకపిల్లవానిని చూచి రావలయు ననగావిప్రులు మగుడి తిరుగం జాలక సావిత్రిమనస్సు కరిగించవలె నని యోచించి త్వరగా సావిత్రివద్దికి వచ్చి యేమను చున్నారు.

బ్రాహ్మణ సావిత్రి సంవాదం - ఆటతాళము.

బ్రా॥ అమ్మరో వినవె నీయదృష్ట మేమందుమమ్మ-ముద్దుగుమ్మా॥
సా॥ ఏమివార్తలోకాని యెరిగించి చెప్పుమాయయ్యా - బాపనయ్యా॥
బ్రా॥ మాకు తేజముగలమగడు నీకు మంచిజోడు-దొరకినాడు॥
సా॥ వవూరు యేభూమి యేమి పేరు గిరిధైర్యా-విప్రవర్యా॥
బ్రా॥ సత్యవ్రతుడుపేరు సాళ్వదేశము గలవాడు-సొగసుకాడు॥
సా॥ ఎట్లువున్నాడో యిప్పుడే మాని నమ్ముదువాని - వన్నెకాని॥
బ్రా॥ రారాజు లిలయందు రారునీమగనితో సాటి - వినవెబోటి॥
సా॥ అట్లయితె మంచిది యతనిగోరితిమదిలోన-నీదుమాన॥
బ్రా॥ నేనుచెప్పినమాట నీమదినిజమనుకొమ్మ-మాటనమ్మా॥
సా॥ నానోముఫలమేమొ నాకేమిదోచదు యింత-సత్యవంత॥
బ్రా॥ నీవుచేసినపూజ నేటికి అనుభవమాయె-సమ్మతాయె॥

సా॥ ఇటువంటి పురుషుని యెన్నడు మాతండ్రి దెచ్చు- దయవచ్చు॥
బ్రా॥ యీచక్కానిపురుషు నెక్కాడనేజూడ లేదు- విన లేదు॥
సా॥ ఇలయందు చక్కపురీశునికి మ్రొక్కినాను- నమ్మినాను॥

బ్రాహ్మణి-గీ. చిరుత వినవమ్మ నీయొక్క వరునిరూపు, బలము యౌవనము కీర్తిప్రబలకాంతి, ధాతకైనను వర్ణింపతరముగాదు, నీ యదృష్టము మంచిది నీకు దొరికె.

సా-గీ. ఏమినేతునేనురెప్పుడు చూతును, చెప్పగా నామనసుచంచలించె, దైవమిట్లు మమ్ము తగగూర్చినందుకు, నాదుతండ్రిదెపుడు లగ్నంబు నాకు జేయు. బ్రాహ్మణి-గీ. వనిత వినవమ్మనీతండ్రివద్దికిపుడు, సరగు నను బోయివేడుమీసత్యవ్రతుడు, పురుషుడే కాని మఱియొక పురుషు నొల్ల, ననుచు బల్కుమి వద్దన్న నతని విడకు.

వ. అని చెప్పినంతలో తండ్రివద్దికి బోయి యేమను చున్నది.

క. దండము మద్రధరేశుడ, దండము లరికోటిగర్వదండిత నీకున్
దండము సింధుకృపాకర, దండము నాతండ్రి వేయిదండము లిదుగో.

రాజు-గీ. మళ్ళి వచ్చుటేమి మదికోర్కి సిద్ధించె, వరునికొఱకు వెతకవచ్చినారు, నీకు సమ్మతైన రాకొమారుని గోరు, గడియలోన దెత్తు కమలనేత్ర.

సా-క. ఓగంభీరసముద్రుడ, నేగోరనువరునిగోరు దెట్లు మనసునన్, సాగనుద్యుమత్సేనాత్మజు, నేగోరితి గాని పరుల నెమ్మది గోరన్.

రాజు - సావిత్రి సంవాదము - దరువు - అటతాళము.

రా॥ ఓతల్లి యతనిపై వొప్పెదు నీమనసు - బాలికామణి-యితర నాథుల గోరుమి నాడేతెచ్చెద నీకు - బాలికామణి॥

సా॥ అతడెందు కనవద్దు ఆమాట జెప్పమి-రాజధీమణి-మమ్ము జతగూర్చిపుట్టించె సరసిజభవు డిలలో - రాజధీమణి॥

రా॥ అతనితండ్రి పుట్టు అంధుడై యున్నాడు - బాలికామణి-వారు యతివేషధరులయ్యు నడవిలో నున్నారు- బాలికామణి॥

సా॥ రాజ్య ముండగయడవి రాజిల్లెనెందుకు-రాజధీమణి - యింత వ్యాజ్యమెందుకు వచ్చె వనసూలో చరియించ-రాజధీమణి॥

రా॥ శత్రూలచేతను జగమెల్లా నోడిరి - బాలికామణి - యింత మాత్రాము దెలియాక మదికోరె దెందుకు-బాలికామణి॥

సా॥ ఎట్లువుంటే నేమి యితరుల నేనొల్ల - రాజ - యెన్ని గట్లు దిరిగినగాని కాంతుడె నా కతడు- రాజ॥

రాజు॥ నాతోడ వినగదె నయము లేదతనితో - బాలికా-నీకు యీ తీరెందుకు బుద్ధి యిచ్చియించనె తల్లి-బా॥

సా॥ అతని తెచ్చితే కానియవనిలో బ్రతుకానూ-రాజ- నాకు, పతి యతడే నని ప్రాణము నిలిపితి - రాజ॥

రాజు॥ కీరవాణిరో నీవు కోరినట్లుగ జేతు - బాలి - ధరణి, చారుచుక్కాపురి స్వామిసాక్షిగనమ్మి - బాలి॥

వ. ఈరీతి సంవాదము జరుగుచున్నంతలో నారదుడు వచ్చె నెటువలెను.

నారదుని రాకడ దరువు - అటతాళము.

మునికులవుంగవుడరా-మాధవుని- నమ్మి చరియించెదనురా - అనుపమసుందరమైనట్టిసొమ్ములు - తలపూన మెరయంగ దాల్చి చరించేటి॥ ము॥ పంచరంగుల వీణబట్టుచు సదా-పంచబాణునితండ్రి నెంచుచు-సంచితమైనట్టి జపమాలచేతిలో మించి ప్రకాశింప మేదినిదిరిగేటి॥ ముని॥ లలితంపుశిఖ మూడివీడగ నుదుట తెలివైనతిరుమాణి మెరయుగ - కిలకిలనవ్వుచు కిన్నెరమీటుచు-యిలయందుచాలగ నలగుచు దిరిగేటి॥ ముని॥ ధారుణిచుక్కాపురీశుని మదిగోరి నుతింతు - లక్ష్మీశుని ద్వారకవిను మద్రధరణీశునకడకు నేవారకవచ్చి తివ్వలపొనివ్వర॥ ముని॥

ద్వా-క. ఎవరయ్యా మీరలిపుడు, అవిరళముగజడలవేసు లంబరములతో, సవినయముగ వచ్చు టేమియు, ధవళాంగుడ తెల్పవయ్యా దారుధ్య మునక.

నారదుని - ద్విపద.

వినరోరి నావార్త వినజెప్పెదాను-జననియు భారతి జనకుండు ధాత
బ్రహ్మఋషినిర ద్వారపాలకవినుమిా-బ్రహ్మాండనాథుని భజియించెదాను
నాయొక్కనామంబు నారదుడనోరి - యీయవనిపై జనులువినుతించెదను
వాసవుపాడజూచి వైకుంఠు జూచి - వాసిగకైలాస వాసుని జూచి
ఘనసత్యలోకేశు గనుగొనిపిదప - వినుమిపాతాళమును వీక్షించిమరియు
మర్త్యలోకమువచ్చిమనుజులజూచి-సత్యవంతులచూచి చరియించదలచి
వచ్చితిరశ్వపతి వద్దికి నిపుడు - మచ్చికతోడనా మది వినిపింప
వరవీణబట్టుచునువాయించుచును - ధరచుక్కాపురివాసుదలచిభజియించు.

దరువు - ఆదితాళము.

హరిగోవిందం పరమానందం బాలముకుందం మకరందం॥ హరి॥
గరుడతురంగం ఘనరుచిరాంగం కరిరిపుభంగం శ్రీరంగం॥ హరి॥
సరసిజనేత్రం సన్మునిమిత్రం సురనుతపాత్రం సుచరిత్రం॥ హరి॥
సురుచిరచేలం సుందరవాలం దురితవిఫాలం శ్రీలోలం॥ హరి॥

శరధిగంభీరం జగదాధారం ధరధరధీరం దధిచోరం॥ హరి॥
ఉరగశయానం వుజ్వలవసనం కరిరిపుదళనం ఖగగమనం॥ హరి॥
తారపురీశం దానవనాశం చారురమేశం జగదీశం॥ హరి॥

వ. ఈరీతి భజన గావించుచు రాజుగారివద్దికిపోయిన కని రాజు యేమనుచున్నాడు.

క. నాపూర్వఫలము మంచిది, మీపూజలు సేయగలిగె మేదినిమీదన్,
యేపుణ్యాత్ములకబ్బవు, మీపాదములిపుడు నాకు మెప్పుగ దొరికెన్.

నా.గీ. మంగళము రాజరాజేంద్ర మారతేజ, సంతతము నీవు సిరిగల్గి సకలసుఖము, లనుభవించుచునుండుమి యనవరతము, కీర్తిసాధించు మిక నీవు భూతలేశా.

రా.గీ. యతికులేంద్రుడ నీమది నేమిచింత, తెలియజెప్పగవలయును దేవనీదు, పాదసేవకుడై నేనుబ్రస్తుతించి, అడిగితినిగానమదికోర్కెలాన తిండు. రాజునకు నారదునికి సంవాదం - దరువు - అటతాళం.

నా॥ రాజేంద్రదయిారమణీమణి యెవ్వరయ్యా- చెప్పవయ్యా॥
రా॥ నాచిన్నికూతూరు నలినాయతాక్షిది- బాల-సుగుణాలవాల॥
నా॥ యింతచక్కనికన్య కెక్కడపురుషుని నీవు- దెచ్చినావు॥
రా॥ యెంతచక్కనిరాజు లెందరినైనసమ్మతించదు- మనసుంచాదు॥
నా॥ చిరుత మాటలు విని మరచియెట్లుంటివిరాజా- కల్పభూజా॥
రా॥ సాళ్వభూవరుకొడుకు సత్యవ్రతుని గోరినాది- మెచ్చినాది॥
నా॥ అట్లయితె మంచిదె యతనీగోరిన సమ్మతాయె- తా మోసమాయె॥
రా॥ మోసమాయెనాని ముక్కపిరచుట తోచదాయె- బుగాలాయె॥
నా॥ చూడమందరమాను సొగసైనయావన్నె కాని- రూపుకాని॥
రా॥ కరుణాలోజెప్పగ కానియంటు మరికొంత- తగిలెచింత॥
నా॥ పుడమిలో శ్రీచుక్కాపురివరకేసరి తోడు- మంచివాడు॥

రా.గీ. నారదోత్తమనామదినాటెచింత, యెట్టులున్నదొ కానినాకెరుగ జెపుడీ, కపటబ్రాహ్మణు లిట్లు నాకడకువచ్చి, సమ్మతిని చెప్పిపిల్ల సరేమి యనగా. వ. ఓమహాత్మా నాకుమూర్తికు నాథు డయినవాడు యెట్లాటివాడో చెప్పుమి మహాత్మా.

నారదుని - ద్విపద.

ఓరాజ వినవయ్య పుర్విపై నతడు - శూరత్వమునదండి శూరుండువినుమి
వనజారికన్న చ[illegible]ముజవాడు - దినమణికన్న మించిన తేజమొప్పు
సకలధర్మాధర్మశాస్త్రములయందు- ప్రకటితంబుగ బృహస్పతివంటివాడు

చిన్నప్పటిపేరుచిత్రాస్యుడయ్యా- ఎన్నగను సత్యంబులన్ని విడుచుటవలన
సత్యవ్రతుండనిజగతిపై వెలసె-అత్యంతప్రేమగల యవనీశుడయ్యా
మరియొకముచ్చటమదినుంచవయ్యా - పరిణయంబాదిగాపన్నెండు నెలలు
బ్రతికిజీవించియుపరలోకమందు-అతివేగమునజేరు ననృతంబుగాదు
యిదియొక్కటేగాని యింకేమిలేదు- మదిసంశయించెను మనసొప్పదయ్యా.

రాజ-గీ. ఏమిసేతునేను నీయబలకెందుకుఁ, బుద్ధిపుట్టె నతడు పురుషుడనుచు, వలదు వలవదంటె వానిని గోరెను, బుద్ధికుదుర జెప్పువున్యులెవరు.

నారద-గీ. అతనియందు గుణము లధికంబు లున్నవి, గాన వినుము లగ్నమైనవెనుక, నొక్కవత్సరంబు నుండి మృతించును, నీకుగనుక చెప్పితింతమాట.

రాజ-క. మాకుఁ బరమగురుండవు, నీకుఁ బూజించెదాను సేరువు తోడఁ, సాకల్యంబుగనిప్పుడు, యీకంజదళాక్షి నతని కిత్తున చెపుమా.

నా-గీ. రాజవినవయ్యయీచిన్నిరమణిమనసు, కోరినటువంటి వరునకు కూర్మినిపుడు, మగువజేసినపుణ్యంబు మంచిదైతె, సత్యముగ చిరంజీవుడౌ జనవరేణ్య,

వ. అని నారదుండు సంతోషించి యెటువలె భజనజేయుచు పోయెను.

దరువు - ఆదితాళము.

భజరే శ్రీనారసింహం - భక్తదురితాపహం కరిరాజసన్నుతాఖ్య గరుడప్రవాహా॥ భ॥ హరికతకోటిరూప - హరిహయపూజితా - నిరుపమ శ్రీతిచేలా-నీరజభూసన్నుత॥ భ॥ గిరినాథార్చితాంగ కరుణారత్నాకర - శరణుశరణు దేవ శంఖచక్రాయుధ॥ భ॥ వరచుక్కాపురినివాస వనరుహలోచనా - నరసింహదాసపోష నగవైరిజానఖా॥ భ॥

వ. ఈరీతి నారదుడు పోయిన తర్వాత నింక సాధించెదనని తన కుమార్తెను రావించి యేమనుచున్నారు.

గీ. ఇంతమంతనము యెందుకె రామచిల్క, జోడుదప్పినంతజూడ లేను,అతనిఆయువైతె యర్థాయువని తెలిసె, యేమిసేతు లగ్నమెట్లుసేతు.

సా-గీ. నీవు చింత సేయనీతిగా దేశంద్రి, మనసుగోరినతనిమాన లేను, వనితయందుపతివ్రతధర్మముండెనా,పతికియొందైనగానియాపదలుదొలగు.

రాజకున్ను సావిత్రికిన్ని సంవాదము - దరువు - ఆదితాళము.

రా॥ ఓతల్లిరో నామాటవినుమ-యీతీరయితె నేతాళ లేను॥ వో॥

సా॥ నాయన్ననీకింతేమిచింత-నాయందికోపా మెందుకుయింతా॥ నా॥

రా॥ కోరినటువంటిపురుషునివద్దు - వారనినిదినితల్లీవద్దు-వో॥
సా॥ యితరచిత్తాము లేదునాయందు-అతని గోరితినామనసందు-నా॥
రా॥ మాయమ్మారోలగ్నమెనేడు-ఆయేడేమృతినైపోతున్నాడు-వో॥
సా॥ నానోముమంచిదైతేను-తానేదీర్ఘాయువై బ్రతుకూను-నా॥
రా॥ ఈడునాకేపాటివున్నాది-వాడేకావలెనాదేమున్నది-వో॥
సా॥ ప్రాణమైనవిడిచిపెట్టవలెను-మానమదే జీవించావలెను-నా॥
రా॥ మానాభిమానమనుటాకు-చాలాయింతాపంతమూయెనీకు-వో॥
సా॥ మనసుబోయినతరువాత-తనువునిల్చిన రీతిగాద-నా॥
రా॥ యేలనేతల్లి ధర్మాములన్ని-చాలవిడనాడ నేర్చితివిన్ని-వో॥
సా॥ ధారుణిచుక్కాపురీశుని-వారాకతలచినేవరియింతునేవాని-నా॥

వ. అనినఅశ్వపతి తనమనస్సునిలుపంజాలక ప్రధానితో ఏనునుచున్నాడు.

రాజు-గీ. వినుమువోమంత్రి నేడుసావిత్రిమతము, సత్యవ్రతుగోరినాదియాజనవిభుండు, పరిణయంబాది నొక్కవత్సరముబ్రతికి, చచ్చునంచును నారదుండు జెప్పి పోయె. ప్రధాని-గీ. అందుకేమిసేతును యువనియందు, మనకుసమ్మతించి నటువంటి మనుజవరుని, దెచ్చిలగ్నంబుజేతాము మచ్చికలర, తనయకునుబుద్ధి జెప్పుమిా జనవరేణ్యా.

రాజుకు ప్రధానికి సావిత్రికిన్ని సంవాదము - దరువు - అటతాళము.

రా॥ వినదూవినదూ నేజెప్పితె మానదూమానదూ మానాకనీవైన మరపించుబుద్ధి॥ ప్ర॥ కోరూమి కోరూమి తలచినవరకు - మారకుమారకు వారిజాక్షిరో నీదు వరునిదెమ్మనుమి॥ సా॥ మానాను మానను ఆమాటలు వినసూ-వినను ధ్యానమందుంచినవానినేవినను॥ ప్ర॥ మానదుమానదు నేజెప్పితె వినదు మానాసమందిడిన మగనిదెమ్మనెను॥ రా॥ ఏమిసేతునిక నాపుత్రికి ఏమిదోచక దిక భామానుయిటువంటి మంకువద్దనుమిా॥ ప్ర॥ కల్లగాదువినుమా నామాటలువుల్లమందిడుమా-తల్లిదండ్రులమాట తగ నమ్మబోకు॥ సా॥ యిందరికిజెప్పి నేగోరిన సుందరుని విడతునా- గంధర్వలగ్నంబు వేగ జేసికొందు॥ ప్ర॥ యెంతకని చెప్పాదు నామాట మంత్రైన గైకొనదు-పంతముచేసినా వతియాతడనెను॥ రా॥ తగదు తగదనుచు ఆబుద్ధులు తప్పవద్దనుమిా-ఈడవేలనా రాజు దారిద్రుడనుమా॥ ప్ర॥ చిత్తగించుమిక నామాటలు-వుత్తమ మనుకొమ్మిక అత్తకుదారిద్రము నిజమనుమా॥ సా॥ యెట్టివారయినను రాజ్యము లేక గట్లుతిరుగగాను- గట్టిగనాతడు శాంతూడె నుమ్మి॥ ప్ర॥ వలదువలదంటేను ధర్మమునాకు కలదా- నేనుతలచినపురుషుని తగవిడువననెను॥ రా॥ ఏలకోరితివే నాచిల్కా-నీకు-

యిలయందు యింకొకని తలచుకొమ్మనుమి॥ ప్ర॥ వ్యర్థాము వో రాజ కుమారైరో వినుము-అర్థాయువనివాడు అదినిజము మనకూ॥ సా॥ మన సుబోయినాక పతివ్రతమనము-బోయినట్టేను మానక చుక్కాపురి మాధవుసాక్షిగ॥

ప్ర-గీ. వినుమి రాజేంద్ర నీబిడ్డవినదుగాన, నారదునిమాటసత్య మని నమ్ముకొని, నేడులగ్నంబు నియమించి నిఖిలజనుల, సమ్మతముగను జేయుమీ జనవరేణ్య.

వ. ఇవ్విధంబున జెప్పిన రాజు భగవత్ చరణ కంజములయందు చిత్తంబు నిలిపి యేమను చున్నాడు.

రాజు- సీ. వినవోయిసుందర మనబాంధవులకును శుభపత్రికలు వ్రాయు చోద్యమునను, తగతురంగంబులు కమనీయమైనట్టి వస్త్రముల్ భూషణావళులుగూర్చి, లగ్నంబునకు నేమి లక్షణంబులుగలవో సంతోషమునగూర్పు సత్వరముగ, ముత్తయిదులను గూర్చి ముదముతో విప్రులరప్పించుమీ వేడ్కరయముతోడ, పరగనీవేళ లగ్నమని పట్టణములో, వీధివీధులయందును వింతగాను, చిత్రముగసాటించియు చిన్న పెద్ద, లందరికి తెలియసేయుట కాజ్ఞ సేయు.

వ. ఇవ్విధంబున యాజ్ఞాపించియు మగుడ వితర్కించి ప్రధానితో నేమను చున్నాడు మనకు తగిన చుట్టములు గాక రాజ్యహీనులై సంతు లేక అరణ్య సంచారులై యుండిరిగాన మనబంధుజన భృత్యసైన్యంబులు చూడగ రారాజుల యెదుట లగ్నంబు సేయ మనస్సు హెచ్చదు గావున బ్రాహ్మణద్వయంబును సావిత్రిందోడ్కొని యచ్చట అరణ్యంబునందు చేయవలె నచటికి పోవలయును.

ప్ర-గీ. సత్యమేనయ్య యీమాట జనము వింటె, పెదవారలకును చిన్నబిడ్డ నిచ్చె నంచు హెచ్చరిక లేక వాదించగలరు. చిరుతకు యడవి లగ్నంబు జేయవలెను.

వ. అనిన యీమాట నిక్కంబని రాజు తన ప్రధానిం గూడి బ్రాహ్మణద్వయంబును సావిత్రిని భటులను దోడ్కొని రథంబు నెక్కి అడవి కింబోయి ద్యుమత్సేనునితో నేమను చున్నాడు.

రాజు-గీ. ధరణినాథేంద్ర సత్యాదినిపుణ, కోరివచ్చితి మునిరూప కుటిలదూర, బాంధవుడవంచు నమ్మితి భక్తితోడ, సాళ్వభూనాథ వే నమస్కారములును.

సంవాదము-దరువు-అటతాళము.

ద్యు॥ ఓరాజమీరొక్క వూరుపేరేమందురయ్యా- చెప్పరయ్యా॥
అశ్వ॥ మద్రదేశము మాదేశమందురో యయ్యా- వినవయ్యా॥
ద్యు॥ యేమిపేరునీదు యెందుకువచ్చితివిందు- అడవియందు॥
అశ్వ॥ అశ్వపతినిపేరు అతివనిచ్చెదను మన్నించు- దయయుంచు॥
ద్యు॥ అడవిలోఫలమమ్మునపకీర్తిసేయాగనీవు- వచ్చినావు॥
అశ్వ॥ వియ్యమొందెదనంచు వేగిరమున వచ్చినాను-దయతోను॥
ద్యు॥ సంపన్నులుమీరు సాగామీతోటి మాకు- తల్వబోకు॥
అశ్వ॥ కలిమి లేములురెండు కలయచీకటి వెన్నెలయ్యా-నమ్మవయ్యా॥
ద్యు॥ అతివసుందరినీకు మారునికిచ్చుట నీకుమోసము- చాలదోషము॥
అశ్వ॥ అడవిలోనుండగ అతివమనసుకోరినాది- మెచ్చినాది॥
ద్యు॥ యతులమయ్యామేము యడవిలో దిరుగుచున్నాము-ముగ్గురాము॥
అశ్వ॥ సాధూలపైప్రేమ సావిత్రికి చాలనుండు-కోరుచుండు॥
ద్యు॥అయ్యయోయిటువంటిఅబలకెందుకుయింతకష్టము-మాతోనిత్యము॥
అశ్వ॥ యిటువంటిబుద్ధిమీరాత్మలో దలచకండి- యేలుకోండి॥
ద్యు॥ ఏలుకొందుముగానియబలమాతోయడవియుండదు-మనసుపొందదు॥
అశ్వ॥ వసుధచుక్కాపురివాసుడు మిమ్ము పోషించు-సవరించు॥

ద్యు - క. దారిద్రులమయ్యుంటిమి, మారాజ్యము పరులకిచ్చి మదిగుందియునీ, ఘోరాటవందు నుండగ, నీరాజముఖినిమాకు నిచ్చుట తగునా.

అశ్వ-క. నమ్మకుదారిద్ర్యంబును, నమ్మకు సిరిసంపదలనునమ్మితి వేనిన్, నమ్మించి కొనకు జేరుచును, పమ్మితిత్తో రెంటినొక్క సమమన వయ్యా. వ. అనిచెప్పిన మంత్రిని బిలిచి యేదోయొకరీతిచేత నతని మనస్సు కరిగించు మనె నెటువలెను.

సంవాదము దరువు - ఆదితాళము.

అశ్వ॥ మంత్రివర్యనామాటగైకొమ్మితంత్రముతోపోయిదయజేయుమనుమి
ప్ర॥ రాజేంద్రయీరమణి గయికొమ్మి వీజన్మఫల మింతాయె నుమ్మి॥
ద్యు॥ యేలనుమీతోటి వియ్యంబు బాలకెందుకు యీబహుకష్టంబు॥
ప్ర॥ మాజోటివారల కెందుకనిరో మేము భాగ్యహీనులము వద్దనియె॥
అశ్వ॥ భాగ్యాము లేకున్నానుగాని యోగ్యమాని తెలుపునుజ్ఞాని॥
ప్ర॥ యీపిల్లకోడలైతేను శ్రీపతిమీకు సిరులొసగును॥
ద్యు॥ దేశమెల్లనోడివచ్చితిమి భాసురాంగి యిట్టి బాధకోర్వ నుమ్మి॥

ప్ర। యెంతాకుజెప్పినగాని వినదు యింటికి కష్టమిందుకన్నాడు।
అశ్వ। జోటికినీనుతుపై ప్రేమనాటినదని తెలియజెప్పుమా।
ప్ర। సుందరీప్రాలన్నియు నీదునందనునిపై నుంచినాది।
ద్యు। ద్వారకగానినీమనను చారుచుక్కాపురి స్వామిరక్షించు।

వ. ఇట్లు సంతోష పడగానే అశ్వపతిరాజు ద్యుమత్సేనునితో నేమను చున్నాడు.

క. రాజేంద్ర నీసుతనయుడు, యేజాగనునున్నవాడో యొలమితో నివుడా, యాజానుబాహునిప్పుడు, నేడాచెదపిల్వనంపు నిక్కముసుమ్మా.

వ. అనగా మునియాశ్రమవాసు డయిన సత్యవ్రతునిపిలువనంపెను.

సత్యవ్రతుడు తెరవెడలుటకైదరువు - ఆదితాళము.

జ్ఞానసాగరచంద్రుడనురావినరా సేను-ద్యుమత్సేనుని ప్రియకొమారుడను- గానలోలు పదకంజయుగంబును- మానకతలచిన మనుజాధిపుడను। జ్ఞా। కోటికోటిసూర్యతేజుడనురా - ధరలోన నాతోసాటిలేరురజెప్పెదనురా - నాట గౌలకర్ణాటాది గంభీరాద్వరులను నేరణములోగెల్చెద। జ్ఞా। సకలశాస్త్రంబులు చదివినానురా ధర్మాదులందు ప్రకటితమైప్రజ్ఞానుడనురా-వికలుమమైన నడతగల్గి బల్కుకుమారుండనుగుణాత్మకవిభు। జ్ఞాన। ధరణీజనులాను బ్రోచెదనురా మదిని సంతోషకరముతోడుత చరియింతునురా-ధరచుక్కాపురి నరసింహదాసునివరదుడై ననరహరిని భజించెద। జ్ఞాన।

ప్ర-గీ భళిరనినుజూచితే నాకు భ్రాంతి గల్గె, ధన్యచరితుడ నీతల్లి తండ్రినామ,ములను జెప్పుమి నాతోడ మోదమలర, యెచటికరిగెద వచ్చితి వెచటనుండి.

సత్యవ్రతుని - ద్విపద.

నాతల్లిభద్రాంగినవమోహనాన్గి-నాతండ్రిద్యుమత్సేనుడనియండ్రుభువిని
మాపట్టణమునుసత్యాపురివినుము - నాపేరు సత్యవ్రతు డనిపిలుతూరు
జనకునియాజ్ఞచేమునిఆశ్రమమున-వినయంబుతోజదువుకొనుచునేనున్న
ఇమ్మెగాశాస్త్రంబు లెల్ల జదివితిని - రమ్మని పిలిపించెరా నాదుతండ్రి
పిలచినావిద్యలోపల మర్మమేమి - నలరుచునడుగునో నాతండ్రివిపుడు
చూడబోవలెనంచు పోగనుతో నేను - నేడెందు గడిర్యైన నిల్వక వస్తి
సరగునబోదాము జనపతినిచూడ - ధరణిచుక్కాపురిధాముని నమ్మి.

ప్ర-వ. అట్లయితే నరహరిని భజియించుచు పోదాముపదవయ్య ధీరా.

సత్యవ్రతుని దరువు- ఆదితాళము.

కరుణాసాగరనన్ను కరుణించియేలరశరణాశరణ్య నారసింహదాసాశ్రితా॥కరు॥ నిన్నువిడువగజాల నన్ను మరచుండాకు పన్నగశయన నన్ను పరునిగచూడకు॥కరు॥ నాతండ్రిబిలువనంపెనన్నాదరించుమిా- ఖ్యాతిగల దివి నట్టిఘనత చూపించుమిా॥కరు॥చదువుతో మర్మమేమి సాధించియడుగునో- పదిలముగ నాదుజిహ్వపై నివసించుమిా॥ కరు॥ దండిరక్షకనీదు దయకుపాత్రుడను-సంతోషమున నన్ను సవరించుమ్రొక్కెద॥కరు॥ ధరణి శ్రీ చుక్కాపురిధామ కరుణించుమి - దురితాపహారవు నిన్ను దొరవాని నమ్మితి॥ కరు॥

వ. ఈ ప్రకారముగా ప్రస్తుతి చేసుకొంటూ పోయి జనకునికి మ్రొక్కి నిటువలెను.

క. దండము సత్యసముద్రుడ, దండము సర్వప్రకాశ ధరణీనాథా
దండము సన్నుతబలనీ, దండకు వచ్చితినితండ్రి దయగుణశాలీ.

ద్వి-క. రారా నాబంగారా, రారా నాముద్దులయ్య రారాతండ్రీ
రారా చిన్నికుమారుడ, రారా చదివినవినాకు రమణతో జెప్పుమా.

ద్యుమత్సేనునికిన్ని సత్యవ్రతునికిన్ని సంవాదదరువు-ఆదితాళం.

సత్య॥చదివితి పెక్కుధర్మశాస్త్రంబులన్ని నాచార్యదృష్టి మొదలుగచదివితి॥ ద్యు॥ యేమిజదివినావు యెరిగింపుమిప్పుడు నామిాదదయదలచి నాకువినుపించు॥ సత్య॥ తిరుమంత్రద్వయ చరమంత్రంబుల దెరగెల్లచదివితి వరుసతోనవవిధంబులగురుతులు తెలిసితి॥ ద్యు॥ పరమసంతోషమూ యెపలుకులువినగను- నిరుపమసుందరాంగ నేజేయుపుణ్యము॥ సత్య॥వాసి

గతమరు మంగళాశాసనంబు వాసికెక్కితి నాదుభాగ్యమేమందును। ద్యు। యెవరియాశ్రమమునందు నవరించియుంటివి. అవిరళముగను వారి ఆఖ్య యేమందురు। స। వినుమిభార్గవు డనెడిమునియాశ్రమమున. అనువొంద గానుహరియనుమతి మొదలిడి।ద్యు।వినుమినాతనయనేడువనములోవలను. మనకొక్క మేలుగలిగెను మమతనీడేరును। స। మేలేమిసంభవించె మేది నినాయక.ఆలీలయెట్టిదో నాకానతివ్వుడి। ద్యు। పరమసంతోషు డశ్వపతి తనతనయను కరుణాతోనీకు పెండ్లిగావించెదరట। స। ధరను శ్రీచుక్క పురిధాముని కరుణతో. జనకునిచిత్త మెటుజేసినదన్నతి। సత్య।

వ. ఈరీతి ప్రియసంభాషణలచే సంతుష్టులై యున్నంత అశ్వపతి పిల్లవాని సౌందర్యాదిగుణంబులు చూచి యానందితుడై ప్రధానితో నేమను చున్నాడు.

క. సుందర వినుమాపిల్లడు, కందర్పుని మించినట్టి కాంతియు గలదీ
యిందుముఖనిచ్చుటకుతగు, పొందుగ బంపించుమిపుడుభూసురవరుల౯.

వ. అనిన ప్రధానింపిల్లవాని జాగ్రత చూచెద నని సత్యవ్రతునితో నేమను చున్నాడు.

ప్ర-గీ. వినుము వోసత్యవంత నావిన్నపంబు, నిను నడుగుసమస్యలు వినిపింపవలయు, చదివినటువంటి చదువు నీజాగ్రతంత, జూపి సంతుష్టి చేయుమి భూపతనయ.

ప్ర-వ. విరాట్కంకణనుత నృసింహారాతిసదంసా అని సమస్య యిచ్చిన సత్యవ్రతుండు. సత్య-క. వట్కంత మాత్రు సుతనుళవ,రాట్కరికర హస్తయుగళ రాజితవిప్రా,వృట్కాల మేఘనిభఫణి, రాట్కంకణ శ్రీనృసింహ రాతిసదంసా.

వ. ఈరీతి పమస్య నింపగానే ప్రధాని సంతోషమగ్నుడయి రాజుతో నేమను చున్నాడు.

గీ. అహాహ యిటువంటి చిరుత డీ యవనియందు, దొరక డిక మనము నివ్వ డే తోయజాక్షి, నివ్వవలయును రాజేంద్ర నీతిపరుల, బ్రాహ్మణుల పిలువదోలింతు పరిణయముకు.

రా-వ. ఆలాగైతే త్వరగా పిలువవలయును మంత్రీ.

ప్ర-వ. అనిన ప్రధాని బ్రాహ్మణుల పిలిపించె నెటువలెను.

వ. ఓరిచారుడా శంకర భట్లను, శేషంభట్లను పిలువవలయును.

చా-వ. ఓహో దొరలు పిలువగలము, ఓరంకులంబొట్లు, ఓశంకరంబొట్లు రాజుగారి అజ్ఞ అయిన దని ప్రధానిని పిలువ సాగిరండయ్యా.

బ్రాహ్మణుల వచనం.

బ్రా. వినవయ్యా మొన్నవృత్తది నిన్న దివారాత్రాలు పూజ్యం యీవేళయేమి లేదు రేపుత్యాజ్యం తెల్లవారుజాము రాత్రివరకు యిరు వయిపదిన్నరకు మూడుబొట్లు రెండుపిడ్డలసందున కన్యామూలకు ప్రవే శింపగా శుక్రుడు వెళ్ళిపోయి బాగ నిదురించును.

బ్రా. వధూవరులకు వర్ణవశ్యతారాదృష్ట కూటాదులు బాగాన వున్నవి గావున ఉదయలగ్నము చేయవలెను.

చా. అదిగాదయ్య బాపనయ్యా వెధవలకు బలువుగూటాలు బాగా వున్నవిరాహులుకాలంనీకు లేదునాకులేదు మనపగవాండ్లమవట్టిదండించును అన్నికార్యములకు జామురాత్రికి వృద్ధి అవుతుంది గడియలోశాంతి కెంది వంగుతుంది గనుక పిల్లవానికి తెలుపవలయును.

బ్రా. శ్లో. తదేవలగ్నంసుదినంతదేవ తారాబలం దైవబలంతదేవ, విద్యాబలం చంద్రబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రి యుగస్మరామి.

చారు. అదిమంత్రం కాదయ్యా నేను మంత్రించగలను యొక్కటిమి త్యాహీ దిగితి మేవావురంధే తాతమేన్యం వుభ యోర్ధదదేభ్యః ఇంద్రి యం విసృద్య విప్రాణో భవతి.

వ. ఈరీతి శుభముహూర్తము లగ్నంబుగావించి బ్రాహ్మణులకు అనేకసంభావనలు యిచ్చి తనపట్టణమును గూర్చి పోగలవాడై ద్యుమ త్సేనునితో అశ్వపతి యేమను చున్నాడు.

దరువు - అటతాళము.

బావదయనుంచుమా - నేబాయ్యెద బాలకిని నేలుమ- యీవేళ నావుత్రి నిచ్చినందుకుదీని- యేవిధంబునసైన యేలిసవరించుమి। బా। దూరదేశమునసున్నాము పోషించేటి భారాము నీదేయుంచుము- కిర వాణియేమినేరదు పనులందు ధీరతతోతనచేత తినదిప్పటికి। బావా। కడుపులో దయలుంచుడి కనులతో టిపోడువుతో భయముంచుడి- ఆడి పాడివచ్చి అమ్మ నెయీాపప్పు బోడియెప్పటికైన బువ్వడుగనేరాదు। బా। పోషించనీభారము భాషింపనేరాదీ బాలా- నెట్లయినవి శేమంబుతోదీనిచే పట్టియేలూరో। బా। నాపుత్రిగాదనుకో నీవుగన్నట్టి నీపుత్రిగభావించు కో- యీప్రొద్దునే నైతే విడిచిపోతున్నాను కాపాడిపోషించు కలుగు కీర్తులునీకు- తలిదండ్రిమీారె సుమ్మిఅలిగినప్పుడు యేమిఅనకమన్నించుడి యిలధారు చుక్కాపురీశుని కృపతోడ। బావ।

గీ. బావ నేపోదు యీచిన్ని బాలయిపుడు, తెలియక మెదిలితే దీక్షచేసి, తప్పుచేసినకోపంబుతలచకెపుడు, కన్నబిడ్డనిభావించికరుణగనుడీ.



వ. మరియు తన అక్కైన భద్రాంగితో నేమను చున్నాడు.

అశ్వపతి భద్రాంగుల సంవాదం - అటతాళము.

అశ్వ॥ అక్కరో వోయక్కా చక్కానిచెలిని మన్నించుమి పోషిం చుమి - అన్నవోయన్ననాకన్నబిడ్డవలె జూతును దయసేతును - అశ్వ కడుపుగాదునాది కడుపునీదని భావించుమి ః సవరించుమి॥ భ॥ వాక్క కోడలునాకు ఓపికతో మెదలింతును సంతోషింతును॥ అశ్వ॥ యెట్లయిననీదయ నేనేమిసేతునె పోయెద నీకు మ్రొక్కెద॥ భ॥ అట్లయిన పనియేమి అతివ నాయింటిదినమ్ము మాప్రాణము॥అశ్వ॥ చిన్నప్పటినుంచిచేతులతో బెంచి తెచ్చితి మీకుయిచ్చితి॥ భ॥ యిచ్చితేమాయె నీవెందుకు - చింతజేసేవు అన్నారవు॥ అశ్వ॥ బిడియాముతో నిమ్ము పిలువకున్నదుగాని పిలువుమీ యనతలువుమి॥ భ॥ కోడలుగాదు నాకూతురనిభావింతును సంతసింతును- ధరణిచుక్కాపురి ధాముని సాక్షి పోషించుమి దయలుంచుమి॥

గీ. అక్క నేబోదు కోడలి నాదరించు, తల్లి నెడబాసియుండని తరుణి
నిపుడు, విడిచిపోజాల నక్కరో కడుపునిండ, చాల దయలుంచి యేలు
కో సన్నుతింతు. వ. మరియు బిడ్డతో నేమను చున్నాడు.

దరువు - అటతాళము.

తల్లీ నేబోయివత్తునమ్మ నాచిల్క నీదుతల్లిపై చిత్తముంచకమ్మ- కల్ల బుద్ధులు కడకుంచియు నీవెల్లకాలము వారాజ్ఞలోనుండుమి॥ త॥ నీ అత్తజెప్పిన పనులాయెడను మదివేసాటపడక చిత్తముంచియు మెదలవలెను - సత్తచేతమీ అత్తకోపించితె మత్తురాలవయి మారుమాటాడకు॥ త॥ మాకోసమును చింతపడకు - నాతామచిల్క మాకు నపకీర్తి మాటదేకు - వోకంజాక్షిరో ఓపిక గలిగియు లోకులు మెచ్చగ లోలా

తుండు - బుద్ధికలిగుంటివేని నిన్ను నేకీర్తమునను ముద్దుగా తోలుకా పొయ్యేదరు- హద్దులేక నీవటుయిటు తిరిగితె బుద్ధివచ్చును పదుగురిలో పల॥ త॥ నొక్కచిత్తముతోను వుండు పతిసేవలోన చిక్కి నేనున్నశరణు బొందు - చుక్కాపురీశుని మ్రొక్కినుతించియు - చక్కగ మెదలుమి సరసిజనేత్రి నాతల్లి॥

వ. మఱియు అల్లునితో నేమనుచున్నాడు.

దరువు కురుచ - జంపెతాళము.

భూతలవరతనయా తేజోమోదముతోడ నాతిని పోషించురాజా॥ చిన్నప్పటినుంచి నిన్నగోరెను మదిలో మన్నించిపోషించు రాజా॥ తల్లీ తండ్రి నీవె దయసేయుటకు నీవెకల్లానేయకనునేలు రాజా॥ అత్తమామల కన్న ఆత్మ నీయందుంచియు చిత్తామురంజిల్లురాజా॥ నాపుత్రిమణివనికి వోపజాలదునుమ్మి కోపముసేయాకు రాజా॥ అక్కకోపించితె అలిగియున్ననుగాని మఱ్కావగూడదుమిరాజా॥ వరచుక్కాపురీనున్న నరహరికరుణతో చిరుతాను పోషించు రాజా॥

గీ, సతులకును సకలభాగ్యముల్ సంపదలును, యెన్ని లేకున్నగాని తనవిభునియొక్క, కరుణగలిగితె వ్యాజ్యము లక్కడను దొలగు, కానకరుణించి యేలుతొ మానవేంద్రా.

వ. ఇవ్విధంబున ఆలింగనాది పూర్వకముగ వేడుకొనిన పిదప సావిత్రి తన అత్తమామవరునిపోలికెం దాల్చి భగవస్తుతిచేసె నెటువలెను.

దరువు - ఆటతాళము.

నరసింహానీదివ్యనామంబుదయుసేయుపరమానందంబుతోడ ప్రస్తుతించెదదేవ॥ నర॥ దినమణి తేజాశ్రీవనితారమణేశా- నీఅనుపామ కృపతో నన్నాదరించుమి దేవ॥నర॥ ముక్కంటివినుతనా మొరవిని వేగమె - దక్కించినేలు శ్రీచుక్కాపురీవాసశ్రీ॥ నర॥

సీ. నానోముఫలముచే నవమోహనాంగుడు పతిదొరికె ననిచాల సతిశయించి, పతిలగ్నమైనాక పరగయేడాదికి మృతిబొందు నంచు నారదుడుజెప్పె, యింకనాలుగుదినము లీవేళకునునిలచె యిక యేమి సేతునే నెందుబోదు, పతినిప్పు డెవ్వరు బ్రతికించువా రేది యేదైవముకు ముడుపు లిత్తునిపుడు, ఏమిసేతును దైవంబు యెటుల దెచ్చె, ఐతె చేసేది యేమున్నదతనికొరకు, వ్రతముదలపెట్టిచేతు నీవేళ నుంచి, నాల్గుదినములదనుక నాహార మిడచి.

వ. అని నిశ్చయించి వ్రతారంభనిమిత్తమై అత్తతో నేమనుచున్నది.

సంవాదం - ఆదితాళము.

అత్త! సావిత్రి నీమది సంశయంబేమమ్మ - సన్నుతాంగి యిప్పుడీ విన్నపంబులుయెరిగించునాతో - సన్నుతాంగి! సా! అడవిలోనాకొక్క అపేక్షగలిగెను! అత్త! యంత - తడవు సేయక మీరు దయసేయుడిప్పుడు అత్త! అత్త! అబలనీకిపుడేమిఅపేక్షగలిగెను - సావిత్రి!యింత-శపథమేల ననాకుమేలూగజెప్పు- సావిత్రి! సా! వ్రతమును జేసెదవాంఛతోనీనేళ అత్తగారు - అతిప్రేమతో నాకు ఆనతివ్వుడివేగ! అత్త! యేసామీ వ్రతం యిచ్చ్యయించవెతల్లీ - సావిత్రి! దాని - నేమముతో చెప్పు నెలతారో నాతోటి- సావిత్రి! సా!అఖిలసంపదలకై యాదరించెదవ్రతము-అత్త! వోసఖి వినునాలుగు దినంబు-లువవాసంబు అత్త! అత్త!అట్లయితెమంచిదె అతి వారోచెయ్యుము- సావిత్రి! నీవెటుజేసినగాని విహితామెమాకిక-సావిత్రి! వరచుక్కాపురినున్న నరహరికరుణచే - అత్త!నినుమరువకపల్కెద మన్నించుడికనన్ను- అత్త! సావిత్రి.క. మీపాదసేవ జేసియు, నాపాపము లన్ని విడతు నయముగనన్నుఁ, కాపాడివారలిప్పుడు, మీపాలిటి దాసినయ్యి మెలగుచు నుందుఁ.

అత్త.క. ఓయమ్మవ్రాజ్యమెందుకు,నీయందునచాలగలవునీతులుచూడఁ,యేయింతులిట్లుచూడము, మాయింటికిలక్ష్మివయ్యుమమురక్షించు.

వ. ఈరీతిసంతోషపడి యాజ్ఞయివ్వగాను సావిత్రి వ్రతారంభంబు చేసి దేవతాధ్యానంబు చేసె నెటువలెను.

దరువు - జంపెతాళము.

నారాయణదేవ నాపాలిదైవమ కోరిమీపాదములు గొలచి భజియింతుఁ-సాగరాత్మజనిన్ను సన్నుతించెద మదిలో బాగుగనుసవరించు పసుపుకుంకుమను- దండధరనీకు నేదండమర్పించెదను నిండుముత్తయిదువని నీతిగాపాడు - పరమేష్ఠినిన్నునే ప్రస్తుతించెద పతిని పరగదీర్ఘాయువని పాలించవయ్య-చుక్కపురివాస నేమ్రొక్కి వేడెద నిన్ను గ్రక్కునను నా పతిని గాచి రక్షించు!

వ. సావిత్రి వరలక్ష్మిస్తోత్రము చేసె నెటువలెను.

లక్ష్మీస్తవం - కందార్థ దరువులు.

శ్రీకమలాలయమగతీ, లోకత్రయవినుతచరిత లోకతివాసీ, రాకసుధాకరభగినీ, కాకోదరశయను దేవ! దర్వు! కమలామాంపాహి - నమోస్తుతే విమలాశుభదేహీ!శమితార్తజదోష కమనీయమృదుభాషా - మిత్రమమశరాంబమదీయ జననీ శమదమాది గుణాఢ్యినుతహే - కమలామాంపాహి.

సత్యచరిత్రి త్రిజగసుందరి, ధృత కరకమలాబ్జనేత్రి పృథ్వీతనయా, సతతైశ్వర్యప్రదాయక, చతురానన దేవహూత॥ దరు॥ జగతిలలామా-దిక్కింగామి నగజాతప్రేమ-విగతకల్మష దేహి వేదాంతగమ్యశ్రీ-భగవతే మహికరుణా మృగసురాట్మధ్యస్నరామి-జగతిలలామా.

శంపాలతాంగిసురుచిర, చంపకనమసాసంపూర్ణచంద్రవదనా, లంపాచితాంఘ్రి సకలను, సంపత్కర దేవినిచ్చు॥దరు॥సన్నుతించెదనూకవి-జనకోటినిన్నుమెచ్చగనూ - క్రొన్ననవిలుకాని గన్నమాతరో జనము తిన్నగను మొర విన్నవించెద వెన్నుకి సతివంచు సన్నుతించెదనూ.

భవదీయచరణచింతన,పవలునురాత్రంబులందుపతియించెదనీ,భువిజనులకన్న సంపద, లవిరళముగ నిచ్చినేలు॥దరు॥మమ్మా నమ్రొక్కెదను-మమఘోరపాతకమూ - మ్రొక్కగాను వోమ్మైన నా విన్నపము లాలకించి సమ్మతించియు నమ్మినానిల యమ్మనన్ మోదంబుతోన అమ్మా.

భూదేవపితామహ పురు,హూతాది నిలింపులకు మహోత్సవమొసగన్, భూతుల్ కృపచేసినగతి,మాతానాకొసగుమమ్మ॥ దరు॥మహదైశ్వర్యములు-దీనుల తనుజమహామా కార్యములు॥ యహిరాజ శయనూని మహిషి జలరుహనేత్రి-సహజముగ మద్గృహము నన్యగ్రహమదల్చియు దేహిమిత్తరి.

సత్పుణ్యచరితశ్రీవిల, సత్పదయుగళ సుందరాంగి జలధికుమారీ, హృత్ఫుల్ల పద్మనయనీ, జగత్పాపవినాశనీకు॥ దరు॥ కరుణించుమికను-మమదురితకరము దోపగను - ధరణి చక్కపురినరహరి సతినీదు చరణములహృత్సరసిజంబున స్థిరముగనునిడి మొరలుచేసితి- కరుణించుమికను.

వ. ఈరీతి మూడుదివసములుచేసిన నాలుగవనాడు.

ద్యు-గీ. బాలసుగుణాలవాలసుశీలనీవు,దుస్తరంబయిన వ్రతమును వొడగనేల, నీదుసత్యంబుజ్ఞానంబు నీదునడత, అన్ని మెచ్చితినమ్మనాకన్న లార. సా-గీ. మామగారు మీరు మదిచింతసేయుట, కేమివచ్చె నాకు యేర్పరించు, మీడుసేనలోన మొదలియా వ్రతమును, సకల సంపదలకై నేను సల్పితయ్య.

సంవాదం - ఆదితాళము.

ద్యు॥ బాలరో సుగుణాలవాల వినవమ్మ చాలగద వుపవాన మేలతగదమ్మ॥ సా॥ మామరో వినవయ్య మన్నించిమాట - కామితార్థములెల్ల గలుగూనీవ్రతము॥ ద్యు॥ వుత్తామవ్రతమానివుపవానముండి - చిత్తాము నొప్పించ చెల్లాదెతల్లీ॥సా॥వో మామవుపవాసముండి సల్పుటకు-నేమించి చెప్పిరి నీతిపరులటూ॥ ద్యు॥ అయితేమంచిదికాని అతివరో నేడు - చతు

రాతతో పారాణ సేయుమిక నీవు। సా। నేడు సావిత్రికి నేమోముపిడుతు-
వ్రతముక్రియలిశిచె డెల్లనుమామ। ద్యు।యుపవాసముంచుట కోర్చితివెట్లు-
అపరిమితంబయిన అడవిలోనిట్లు। సా। నాకు యెక్కడిదయ్యాఆకలిమామ-
యేకాగ్రచిత్తనై యేనుండగాను। ద్యు। చిన్నాదానవు భక్తియెన్నావళి
మానె - పన్నుగ నాపూర్వ ఫలమేహోయమ్మ। సా। మీాసేవకొరకయ్యి
మేనత్తినాను-వావిగ చుక్కాపురి వానునికృపచే।

ద్యు-గీ. మూడురాత్రు లుపవాస మున్నదాన, వెంతకుద గొన్న దానవోయింతినీవు, ఆకటికి నోర్వజాల వీవతిరయమున, బాలరత్నమా వినుు నేడు పారణయొనర్పు.

సా-గీ. మామగారు మీరు మన్నించుడిక నేడు, ప్రొద్దుగ్రుంకినాక పూజచేసి, కుడువతగును యిపుడు కుడుచుట తగదయ్య, వ్రతము సేయుటింత సతులకొప్పె.

వ. అని తనమనంబున చింతచేయుచున్నంత సత్యవ్రతుడు సమిధలకై అడవికింబోవ సమకట్టి తండ్రితో నేమనుచున్నాడు. స-క. ఓనాయన వినుడిక మీా, నేమన చేతబోయి మెప్పుగనడవుల్ మానక ఫలములు సమిధలు, భూనాథుడ తెచ్చెదాను పొమ్మనరయ్యా. ద్యు-క. సచ్చరిత నాదుపుత్రుడ, పచ్చనిపత్రములు దర్భఫలములు సమిధల్, హెచ్చరిక తోడదెమ్మినా, వత్సా భయభక్తిమదిని వదలక రమ్మా.

వ. ఈరీతి పితసుతవాక్యంబులు విని సావిత్రి తనపురుషునికి నేడు మరణదినంబు గదా అడవికి నొంటిగపోనిచ్చుట తగదని అత్తతో నేమనుచున్నది. క. అత్తాదండము లిడుగో, చిత్తముతో నీకుసేవ చేతునుచాలా, యిత్తరి నామదిగనుమిక, అత్తామీాయాజ్ఞలోన అనువుగనుందుర్.

వ. అనిన యేమను చున్నది.

సంవాదము - ఆదితాళము.

అ। ఏమికోరినావే మనసూలో యేమిదలచినావే - కోమలినీమది కోరిక దెల్పుమి భామరో సిగ్గును భయమెందుకేచెలి-యేసాధనముజూడ తలచికోరితి నీవాత్మలోదలచక వినయంబుతో సెలవిచ్చితోలించుమీా।
అ। వనముజూచుటేమి నన్నువచ్చి యడుగుటేమి - మునులచేతది వనమందుండగ వాంఛనీకేటికి। సా। మునులాశ్రమములు చూచియుమనసుతో మ్రొక్కెదను మనకైశ్వర్యంబునుగల్గెటి దీవనగైకొని సేవచ్చెదయత్తరో।
స - అ। సోపతివరు నీకువున్నారు సుదతి మునులకడకు వోపతివ్రత ఒక్కటివైతివి చూపుదొరుకని చోటులుగలవటా। సా। నాకుసోపతిని వున్నారు మీాకుచెప్పితిని నీకొడుకిప్పుడు సెపముకొరకై ఆకులు సమి

దలకై పోతున్నాడు - మామనడుగపొమ్మి అమ్మరో మన్నించును సుమ్మి- భూమిచక్రపురిధాముని కరుణచే కోమలి నీసుది కోరిక దీర్చున॥ యే॥

వ. అనిన మామసన్నిధికిం బోయి యేమను చున్నది.

గీ. మామ ఓమామ వినవయ్య మహితశీల, మనసునందున నొకకోర్కె దలచి తిపుడు, చాలదయచేసి బ్రోవుమీ సత్వరముగ, పాదముల కేను మ్రొక్కెద పాపరహిత. మా-గీ. ఇంతి బంగారు బొమ్మ వోబంతి నీకు, యేమికోరిక మదిలోన యిచ్ఛయించె, తెలియ జెప్పుమి వెన్నెల తేట యిపుడు, తీవ్రముగ నీదుకోర్కె నే దీర్తు నమ్మ.

సంవాదము - ఆదితాళము.

సా॥ మామ వోమామ వినుమ కోర్కె నేమామూతోడ వనసీమనే జూచెద॥ మా॥ నేనేమి సేతు బాల నిన్నెట్లు దోలుదు చాన వుపవాసము న్నదానవే కోడలా-నే॥ సా॥ వనశృంగారంబు చూచి వచ్చి సావిత్రికి అను వూగ పూజ చేసి అపుడు నేకుడిచెదా॥ మా॥ ఎన్నడిటు లడుగ లేదు యిక యేమి సేతును చిన్నదానవు - అడవిచరి యింతు వేగతి-నే॥ సా॥ హితవుతో సమిధలకయి మీసుతుడు బోతున్నాడు అతని వెంటబడిబోయి నే నడవి జూచెదను॥ మా॥ అతివేగమె సమిదలకయి అడవినెల్లబోయి దిరుగును- అతివరో వానితోటి ఆయాసమెందుకు-నే॥ సా॥ పతిసేవలో దిరుగ పతివ్రతా ధర్మాము-పతినివిడిదిన వెనుక ఫలమేమి మామరో॥ మా॥ వనజాక్షి నీదు మాటలను వినగా సత్యము - వనితరో చిన్నదానవు వనమెట్లు దిరిగేవు॥ మామ॥ నేనెన్నాడైన మందలించితిన నామీదకోర్కెదీర్చి నన్ను పోషించుమి॥ మా॥ నినుదోల నామనను నిలువదు తల్లిరో మునువు నే జేయు పుణ్యాము కోడలవైతివే॥ సా॥ భూమిశ్రీచక్రపురి రాముని కరుణతో భూమెల్ల చూచివత్తు బుగులేల మామరో॥ మా॥

గీ. బాలత్రిరాత్రోపవాసంబు నున్నావు, అడవిదిరుగ శేవంటె వినవు, నీదుకోర్కె నాకు నిలుపవశంబౌనె, శీఘ్రముగ చూచి రావమ్మ చంద్రవదన. వ. ఈరీతి మామ సెలవివ్వగానే పతిపిరుందన జనుట కుద్యుక్తురాలై వరునితో నేమను చున్నది.

ఉ. మానవరాత్తనూజనను మన్ననచేసియు బ్రోవు మిప్పుడీ, కాననమెల్లనేడు పొడగాంచెదనంచు మనంబు గోరితి, మానసమందు కించిదనుమానము లేకను కోరి ప్రేమచే, మానపతాక తేజ వనమేదిని జూపుమి

ప్రాణనాయకా. సత్య-చ. చెలియుపవాస ముండి వనసీమ చరించగలేవు సుందరీ, తిల భుజియించి మజ్జనకు దీవనలంది నిజాశ్రమంబునన్, నలరు చునుండుటొప్పగని నాతోచరింపగ వత్తునంటివయో, లలితలతాంగి నీ తలపులక్షణ మాని వినంగ జెప్పుమా.

వ. ఈరీతి భార్యతో సంభాషించి తత్కోరికను యివ్వంజాలక తండ్రియనుమతి పడయవలెనని వచ్చి జనకునితో నేమనుచున్నాడు. రాజాధిరాజా రవికోటితేజా రాజితాకారా రణరంగశూరా జనక దండ మర్పించెదన్. ద్వ-క. సమిధలుదర్భఫలంబులు, సుమములు కొని తెచ్చెదంచు చొరణ్యోయిపుడున్, సమయంబువచ్చె కర్మకు, విమలాత్మక మళ్లి వచ్చు టేమాయెనురా.

సంవాదము - అటతాళము.

స॥ మనవిచేకొనుడిక నేజెప్పెదను మీకు తండ్రిగారు- నేటిదిన ముందునీకోడలుగోరె నొకమాటతండ్రి॥ ద్యు॥ యేమేమిగోరెను యెల్ల నాగనీతోటి నాదుపుత్ర-బుద్ధికేమితలంచెను యేర్పరించుమీ నాకు॥ స॥ వనముచూడ వెంట వచ్చెద నని పల్కె తండ్రి నేడు- వనితా నావెంబడి వద్దన్నవినదాయె-తం॥ ద్యు॥ కోరినట్టుగదయ్య మీరుచూపించుమి నాడు- చిన్నదానీ యింతకుముందు నన్నుబతిమాలెనునాదు॥ స॥ పడతినిదోలుక అడవెల్లుతిరుగుడు-తండ్రి-నాతో నడువచేతగాదు - నాతికుపవాసంబు - తండ్రి॥ ద్యు॥విరిబోణిమనను విరిగించగూడదు-నాదుదు స్థిరముగ నడువక సావధానమునబొమ్మినాదు॥ స॥ నాకై తెతోచదు నాయన్ననీమనను తండ్రి-యెండాకునోర్వదునుమ్మి ధవళాబ్జలోచన-తం॥ ద్యు॥ వనజాక్షి కోరిన వనమెల్లా జూపించునాదు-నీకు దనరు చుక్కాపురి ధామూడు తోడయ్య-నాదు॥ వ॥ఈరీతి తండ్రి యాజ్ఞ యివ్వగానే నిజపత్నీసమేతుండై యడవికిం బోయి చిత్రంబులు చూపించె నెటువలెను.

స-సీ. చెలియరోనీమదిచింతలెల్లనుబాపిచూపెదవనభూమిచూడుమిదుగొ
మందారచంపక మాధవినురపొన్న ఖర్జూరతిలతరుగణముజూడు
పరిపక్వఫలరసభక్షణచేసియు చెలరేగుచిలుకల పలుకువినుము
సకలజనులకుమది సంతసించగవిరులు వికసించియున్నట్టి విటపములును
కోమలంబులనాసించుకోవెలలునుఅదుగొ కాసారములదిరుగు హంసల వియ్యు, మేటిమృగములు దిరిగేటి చోటులివియు,మునులఆశ్రమములు జూడుమోదమలర. వ. ఇవ్విధంబుగ అనుపమంబైన వనమందు మృగపక్షితరుపుష్పంబులను పుణ్యనదులను సరససరసీరుహంబులను

యత్యాశ్రమంబులు మొదలైన చిత్రంబులు చూపించుచుండ సావిత్రి తనభర్తయైన సత్యవ్రతునకు నేడు మరణదినమని తలంచి యిటువంటి ప్రేమగల వరునకు యేమి కీడువచ్చునో యని మనస్సులో చింతించి భగవంతుని స్తుతిచేసి నెటువలెను.

దరువు - అటతాళము.

ఏమి సేతును హోదైవరాయా యేమిదోచ దురనీదుమాయా। ఏ। యిట్టిపురుషుడు యికదొరుకబోదు - నట్టులేకను యీవనముచూపె నేడు। నేడుయడవిలో యిటువంటిపతికి-కీడువచ్చునేమొ కీడాయెమదికి। ఏ। కోరినట్టుగ వనమంతచూపె నారినీవనిమదిచింతబాపె।ఏ।యింతదయనన్ను జేసేవారెవరు-కాంతునిలో సాటి ఘనులికలేరు। ఏ।యెటులచేతనుయిట్టివనమందు-కటకటా నాపూర్వకర్మమేమందు। ఏ। వరుని యాదవవారించి తేను ధరణికుక్కాపురి హరినిగొల్చెదను। ఏ।

గీ. చెలియరోవినవె నీమదిచింతయేమి, వనముజూచెదననివచ్చి వగవనేల, ఇంకనీమదిలో కోర్కెయేర్పరించు, శీఘ్రతరముగనిపుడునే జేయగలను.

సా-గీ. ప్రాణనాయక నాకేమిభ్రాంతిలేదు, కోరినట్టుగ చూపితిరికొదువలేల, చేడెకొరకయ్యి మీరింత శ్రమనుబడితి, రంచుమదిలోన దలచితినంతె కాని.

సంవాదం - ఆదితాళము.

స। చెప్పరాదా నాతో చెలియరో సిగ్గుపడగనేల- వొప్పులకుప్పనీకప్పటిసమ్మతి మిప్పుడేదిచెపుమా।సా। నాకోసంబయ్యెశ్రమలు నీకుగద్దెనంచు-వ్యాకులపడితినిగాని వేరొక్కవ్యాజ్యమేమి లేదు। సా। అట్టిచింతగాదునాయాన చెప్పవలెను-నట్టులేక నన్నడుగుము నీమదిగట్టుగనంతేల।సా। బాపలేమివచ్చెనాదు ప్రాణనాథవినుమూ-భాసురాంగనాదు భ్రాంతిదీర్చగ మీసరిఎవరయ్యా। స। చేతగాద చెపుమూ యేమిసేతు నడవిలోన-నాతిమణిరో నాతోముందుగ నీతులబల్కితివి। సా। చింత చెందుటేమి మదిలో చెంచరిల్లుటేమి-సంతసమున చాయలుచూచితేమి చేతగానిదేమి। స। నిలువుమిచటనీవు నేను ఫలమూలు దెచ్చెదను-లలనామణిరో నిన్నుచూచితె చలనమూయెమనను। సా। వలదనుట యేమికను నీలోకలందుదిరిగెదాను-యిలమకుక్కాపురి యీశునిపదములు తలచియున్న నేను।

వ. ఈరీతి అన్యోన్యస్నేహంబున సరససంభాషణలచే వనమందు దిరుగు చున్నంతలో యమధర్మరాజు వచ్చి నెటువలెను.

యమధర్మరాజు రాకడ.

క. సనకునిశాపనిమిత్తంబున నరిహరిరూఫుదాల్చి పుడమిలో స్తంభం
బున వెళ్ళిరాక్షసుని జీరిన చుక్కపురీశుగొల్తు రేయుం బవలున్.

దరువు - అటతాళము.

ధర్మరాజేతెంచెను లోకంబులో ధర్మముబహు మించెను- నిర్మల మైనట్టి నీలదేహమునందు ధర్మభూషణముల పంక్తులుమెరయగ- కాల దండము మెరయగ పాశంబులు కదలి చేతులాడగా- శూలంబులనుబట్టి శూరులునడువగ- సాయముగ నెనుము వాహనమెక్కియు॥ ధర్మ॥ ఖండ నంబున శూరుడు భీకరమైన చండకిరణశూరుడు- గండుమీరినయట్టిపుం డరీకము లొప్పయుండు నేత్రంబునుజ్వరిల్లెడువాడు॥ ధర్మ॥ సత్యధర్మంబు లును నడిపించేటి సాహసవంతుడను - ప్రకటితంబుగ పుణ్యపాపంబు లేర్ప రచి సకలజీవుల నెల్ల సవరించెధీరుడు॥ ధర్మ॥ వరమాత్తికంబులును గోమే ధిక వజ్రాలిసొమ్ములూను- స్థిరముగతనువూనమెఱసినటింపగ ధరచుక్క పురిధాముడిదలచేటి॥ ధర్మ॥

ప్రధా-క. జనసమ్మతిమీరెవ్వరో,విలయుంబుగ తెరనువెళ్ళి వేంచే యుడుమీ,అనుపమరూపముచూచితే, మనసుకు సంతోషమాయె సుహి తచరిత్రా.

యమధర్మరాజు తెరవెళ్ళుట- దరువు- ఆదితాళము.

నేనేయమధర్మరాజును వినరా ద్వారక రాజధాని యమలోక ము నును వినరా - దీనులబ్రోచేటి దీర్ఘభుజుండను - మానకజనులను మద

మణగించేటినే-ధరలోన జనులాదెచ్చెదనురా - పాపంబులనెంచి నరకామందు వేసెదనురా - ఓరిమాతో వినునేకాలదండుడను వరలులాయక వాహనుడరా నేప్రళయకాలాగ్ని రూపుడచురా అతిభీకరరక్తకళలు ధరియించితినే - పటుతరమైన గదలతోనూ రోమంబు లెగయ భటులు వెంబాడి నడువాగను కుటిలాత్ములమది గుదియగొట్టుచును కఠినరంపముల ఖండించెదనునే - ధరణిశ్రీచుక్కాపురి నరహరినిప్రణతార్తిహరుని ప్రణమిల్లినిత్యము మరువాకపూజలు చేతువాని- వారిజమిత్రుని గూరిమిసుతుడను మారసుందరాకారుడనురా॥ నేనే॥

ప్ర-గీ. ఎవ్వరోరయ్యా బలవంత మివుమనీదు, భీకరాకారమును చూచిబెదరితయ్యా, నీదుతలిదండ్రి రాజ్యంబు నీదుపేరు, తెలియజెప్పుట తగుభూప దివ్యరూప.

ధర్మరాజు - ద్విపద.

ద్వారకవినర దవ్వారికనీదు - కూరిమితోడ నీకుజెప్పెదను - పద్మిని నాతల్లి పద్మాయతాక్షి- పద్మమిత్రుడుతండ్రిపాపరహితుండు- యమధర్మ రాజని యందురునన్ను- యమలోకమే లేటి యజమానినేర- చిత్రగుప్తులు నన్ను చేరికొలుతూరు- చిత్రంబుగను జనుల శిక్షించితెచ్చి- పుణ్యాత్ములనగొని పూజించి మరియు- పుణ్యంబులిచ్చేటి పురుషుండయేను- సకల ధర్మాధర్మసాక్షిభూతుండ- ప్రకటితంబుగ లోకప్రఖ్యాతుడాను - ఇపుడు జీవిని గొన యిటువచ్చితిర- వృషముతో గొనిపోదు పుర్విలోనుండి- చారుచుక్కాపురి స్వామినిదలచి- యీరీతిలోకములు యేలెద నేను॥

,దరువు - అటతాళము.

ధర్మరాజునువినర ద్వారకచాలధర్మమునడిపింతురా- ధర్మరాజను యేనుధర్మాంబరములతో కర్మసాక్షిసుతుడ నిర్మలాత్మకవిను॥ ధర్మ॥ క్రోరి యుద్ధమునందుచేరి భీకరముతో నారినాదముచేసి- మీరిబాణముదాల్చి శౌర్యముతోడ పోరిద్రుంచిన వెళ్ళిపారిపోదురు నన్నుమీరికవులంత॥ధ॥ చాలభీకరమైన కాలపాశములాను కేలధరించియు కోలాహలముగ ప్రాణులమర్దించి-విశాల మయిన కీర్తిలీలసాటించిన కాలుడరా నేను॥ ధ॥ మేరుధీరుడను బంగారుపన్నీట జల్తారు కొంగు శాలువజారు లోకములో నాపేరు దలచితె చారుచుక్కాపురి నరసింహుని గొల్తు॥ ధ॥

వ. ఈరీతి కాలుడు అరణ్యంబునకు వచ్చుతరి సత్యవ్రతుడు భార్యతో నేమను చున్నాడు.

గీ. ప్రాణనాయకివినగదవె భావమలర, సమిధలును దెంపి తెచ్చియు చనగవలయు, నిప్పుడు నేపోయి తెచ్చెద నిలువుమిచట, ప్రొద్దుచాలాయెనే యిక వువ్వుబోణి.

సా.గీ. అత్తమామల నిద్దరనచటవుంచి, వచ్చినారము నిలువగవలదుమనకు, మంచిఫలములు సమిధలుగొంచురండి, వేగబోదాముజతగూడి విమలచరిత. వ. అనిన సత్యవ్రతుడు భార్యనచట నుంచి సమిధలకై పరవశంబు ధరియించిపోయి బలహీనుడై తెంపంజాలకమగుడివచ్చి గొడ్డలిభూమిపై వైచి వడవడవడంకుచు గద్గదస్వరుడై భార్యతో నేమను చున్నాడు.

సంవాదం-అటతాళము. సత్య బాలరో నాకేమి భయముతోచెనె మది - సన్నుతాంగి। నాకు వాలాయముగ నిల్వవశముగాదువిను- సన్నుతాంగి। సా॥ ప్రాణనాయక యింతభయమేమివచ్చెను-రాజవర్యా। నాదు- ప్రాణమునకుచాలబాధానిపించేను - రాజ। స। నిలవవశముగాదు నీతోడ నోచెలి - సన్ను।నన్నుపలుకరించకుసుమ్మి పరవశమాయెను-సన్ను। సా। అయ్యయ్యోయీమాటలాడకునాతోను-రాజ। నాకు చయ్యనమనసంతచాలదుఃఖంచేను- రాజ। స। తొందరబుట్టెనుతోచదేమిసేతు- స। మనసందు తలిదండ్రులమమతగల్గెనునాకు-స।సా। అట్లయితె బోదము అలస్యమేటికి-రాజ। యిట్టి- గిట్లలోదిరిగేటి కారణమేమయ్యా- రాజ। సత్య। కన్నులు మందుతున్నావి తెలియదు- స। యిక-యెన్ని జెప్పినగాని యిచటపవళించెద-స।సా। నిజముగ జెప్పుడు నేతాళజాలను-రాజ।మది- గజిబిజియాయెను గాభ్ఫ్రవడకసాగె- రాజ। స। యేమిచింతనీకు యిలచుక్కాపురినున్న- స। మనకు- స్వామితోడున్నాడుసంశయమెందుకు - సన్నుతాంగి।

వ. ఈరీతి నిలువశక్యముగాక యింద్రియక్షీణుడై వొకపాదంబుక్రింద భార్యతొడపై శిరంబునిడిపండుకున్నంత యముడు మనంబులోనేమనితలంచుచున్నాడు. గీ. పటుతరంబయిన యీదీర్ఘపాశములతో, పట్టి బంధించి సత్యవ్రతుప్రాణములను, కొంచబోవలె తేజంబునుంచిపైగ, త్వరితముగ నిపుడు నానిజధామమునకు.

వ. అని సత్యవ్రతుని సమీపంబున నిలువంబడిన భీకరాకారునిం జూచి సావిత్రి యేమను చున్నది.

సంవాదం - ఆదితాళము.

సా॥ ఎవరయా మీరలు యెరుగజెప్పుమాటలు॥ యె॥ య॥ యమధర్మరాజును యెరుగవేనన్ను॥ యె॥ సా॥ ఏలవచ్చితి విందుచాలగయీావనమందు॥ యె॥ య॥ పరమపతివ్రత వౌట వెరచినిలచితిసీయెదుట॥ యె॥ సా॥ మునులెల్లజూచినారువింతలిట్టుపలికెవారు॥ యె॥ య॥ పరులకుగానరానుచిరుతనికై జూపినాను॥ యె॥ సా॥ యేమికారణమునీకుయీాయడవికివచ్చుటకు॥ య॥ చెలినీదుభ ర్తజీవిశీఘ్రము చేగొనిపోదు దివి॥ యె॥ సా॥ భటులనుదాచుటేమితటుకుననీవువచ్చుటేమి॥ యె॥ య॥ పరమపుణ్యాత్ముడనియుపరులనంపకవచ్చినాను॥ యె॥ సా॥ యెవ్వరోనన్నిపుడు మీరుయెగ్గు సేయవచ్చినారు॥ యె॥ య॥ వాసిగ శ్రీచుక్కాపురివానునిసాక్షిగనారి॥ యె॥ వ. అని తెలియ జెప్పినవాడై యముడు యెటువలె జీవిని తీయుచున్నాడు.

మత్తకోకిల. దండమెత్తియు భీకరాకృతి దాల్చి జీవిని దీసియుఙ్, మెండుపాశముతోడ గట్టియు మీాసముల్ వడ బెట్టుచుఙ్, గండుమీారిన కన్నులగ్గియు గ్రక్కుచుఙ్ జముడంతలో, నుండకఙ్ బలవంతుడై మది నుజ్వరిల్లుచు పోవగఙ్.

వ. ఇవ్విధంబున యముండు జీవిని తీసికొనిపోవ సమకట్టినంత సావిత్రి తనపతిశవము జూచి దుఃఖించె నెటువలెను.

దరువు - అటతాళము.

పుడమిలోననువిడిచిపోతావా రాజా తడవుసేయక ననుదయసేయు రాజా-ననువిడుచుట నీకున్యాయముగాదెనినువిడిచివొంటరిగ నేనెట్లునిలుతు-అత్తమామలు నన్నుఅడిగితేమందు చిత్తమునాకెట్లుచరియించునిందు-యెవరిపాలై పోదునికనిన్ను విడిచి సవరించు మిక నన్ను సామిదయజేసి-యింతకోపమునాపై నెందుకుసామిపంతమేలను యడవిపాలయితినుమ్మి-ధరణిచుక్కాపురిధామునిదలచినన్ను సరగునపోషించుసామిదయజేసి॥

గీ. అయ్యయొాయేమి సేతు నీయడవిలోన, పతినిబాసియు నేనెట్లు బ్రతుకుదిలలో, పరులకాశించిబ్రతికిన బ్రతుకుకంటె, పురుషు డెటుబాయెనో వెంటబోదు నిపుడు. వ. అనితనతొడపైనిడినప్రియునిశిరంబు దిగువంబెట్టియు పత్రములచేత మరుగు గావించి యముని వెంబడి బోవగా.

యముడు-గీ. ఏమివెఱ్ఱి నీకు యిటు వచ్చుటా నీవు, తనువుతోడరాను తగదు సుమ్మీా, హాటముచేసి తేమి అవునమ్మ యడవిలో, భయములేక వెంట పైనమేల.

డికిపుడు యనరుచురాంగుల్, మెచ్చగసూర్యరుపుత్రులు, సచ్చరితులు గల్గగలరుజనువేగమునన్. ఈరీతి పొమ్మనగానే ప్రియుడులేని వరమొందు కని మిగుడి పురుషుని సమీపమునకు వచ్చి నీరసేంధనమువగిది పడినవాని జూచి దుఃఖించె నెటువలెను.

దరువు - అటతాళము.

వద్దువద్దనియంటె వదలెట్టుబోదు పెద్దయడవిలోన పెనిమిటివిడిచి. వద్దువద్దని పుండరీకాక్షుడు పురుషూడులేని బండదేహంబు వుండేమి సేయూ॥ వద్దు॥ మగనిజంపినదాని జగతిలో నన్ను వగలాబెట్టుచు నరులు వంచింతురేమో॥వ॥ అతిగారవమున బెరిగి అడవిపాలైతి- పతిలేనిహీనాపు బ్రతుకాయె నాది॥ వద్దు॥ అయ్యయ్యొనారాజఅతిదుఃఖవడితి - చయ్యనని వని సమర్థించు లేచి॥వ॥ కన్యప్రాయమునాకు కాంతూడునాకు- యెన్నరానికష్టమేర్పాటుజేసె॥వద్దు॥ గ్రక్కున పురుషూడు గలిగి తేను- చుక్కాపురీశుని సుదతిసిగొల్తు॥ వ. ఈరీతి విరహానల తప్తాంగియై నిలువంజాలక తన పురుషునిపై భ్రాంతి విడిచి పిదప కాలునివెనుక పోయిచేయుచు చున్నది.

గీ॥ ఘోరయడవిలోన ఘోషలుపెట్టుచు, తోడుబావుటేడ కూడ లేదు, ధర్మదేవతవయ్యధైర్యంబుదప్పుట, వలదు దేవనాదు వరునివిడుము.

య-గీ॥ చాలదూరమొచ్చి సతికినదానవు, చేతగాదునడువ నాతి వినవె, దప్పి చేతకాళ్లు తడబడు చున్నవి, మళ్ళిపొమ్మి నాదుమాట నమ్మి.

సంవాదం - ఆదితాళము.

సా॥ మతిమంతనాకుదప్పి మదిగుందుటేలను పతిచరణాసక్తమైన పతివ్రతలాకెల్లను॥ య॥ యింకానీకేమిబుద్ధి యిచ్చయున్నాది పంకజాక్షిరో నీదు పతినివిడిచి గోరుమి॥ సా॥ మరియింకా వేరేచింత మగువలకెల్లాను పురుషూనిసంగాతికిని బుద్ధిగోరుచుండుమా॥ యెక్కాడివురుషుడమ్మ యెక్కాడిసంగతి దుఃఖపడకు యెంత దుర్భ్రమలేకొన్నరో॥ సా॥ తొందరజేసినన్ను దుఃఖంపజేయకు బంధువర్గములబ్రోవని ప్రభువులుండేటికి॥ య॥ యేమిసంబంధములు యిలజనులతోను కోమలివినవే యింత ప్రేమనీకేటికి॥ సా॥ ఆర్యులకెల్ల దాను లాత్మబంధువులును సూర్యజా నీకునేను చుట్టమునైతిని॥ య॥ యింతజ్ఞానము నీకుయెక్కడగల్గెనే యింతి నీవాక్యములకు సంతోషమైతిని॥ సా॥ పతిభక్తి గలిగినా సతులాకు జ్ఞానము హితవుతో తానెగలుగు యెవరుజెప్పెదరు॥ య॥ నీకు ప్రసన్నుడనైతినీకిష్టంబైనదివో కీరవాణిరోనీవాక్కువరిమదుగుమి॥ సా॥ పతివిరహంబుచేత బలమాలుకొంటని పతిసత్యవంతులబ్ధ జీవితునిగా జేయుమి॥ య॥ కోరినట్లుగనిత్తు కోమువాలంకేలను చారుశ్రీచుక్కాపుర స్వామిదయచేతను॥

య.-గీ. కొనుము నీదుపతిని కోమలి వీడును, నాల్గునూర్లవత్స రములు బ్రతికి, పుత్రులనూర్గుర పడసి భూతలమున, సాధుజనులకు ప్రియు డౌను సత్యముగను.

వ. మరియు వీడు చతుశ్శతాబ్దములు జీవించు శతలాభంబుగలుగు యజ్ఞయాగాదులవల్లదేవతలం దృప్తిజెందించుచు వంశభూషణుండై వర్ధిల్లునని చెప్పి యంతర్హితుం డయ్యె, పిదప సావిత్రి సంతోషముతో తొల్లింటివలె ప్రియునిశిరంబు తొడపై నిడుకొని యున్నంత సత్యవంతుడు నిదురించినవాని తెరంగున లేచి యేమనుచున్నాడు. క. ఇంతిరో నిద్రబోయితిని, చింతనుగా వుండి తెల్వి సేయగవలదే, యింతవు ముందు గనిచటికి, పంతముతో వచ్చినట్టి బనియును జెపుమా. సా.-గీ. నిద్రజెందితి రీమాట నిజముగాదు, స్వప్నమునుపించె తోచదు సత్యవంత, చింతజెందుట మదిలోనచెల్లదయ్య, యెవరు మన వెనుకవచ్చేరు యడవిలోకి.

సంవాదం - ఆదితాళం.

స॥ కలగాదుయీమాటకలకంఠినాకును తెలియాగజెప్పగదవె తీవరపడక॥
సా॥ రేపుజెప్పెదను నన్నుకాపాడుమిపుడుభూపాలతనయుండభువికిచలగ॥
సా॥ మాటగాదునీకు ఆమనుజు డెవ్వడోయి మాయలేలజెపుమి పోదు వేగ
మిసామి॥ నిదురపోతి రేమి గురుతున్నదీ యేమని తెల్పుదు యీమాటమీ
కును॥ కల॥ యేమేమిజరిగె మాటలెక్కడీమనుజుడు కోమలీ నాతో నీకుటి
లాము తెల్పవె॥ సా॥ మీకోసమయ్యెచాల వ్యాకులపడితిని యీకానన
మునందుయేమిగురుతున్నది॥ స॥ వరగున జెప్పవైవె చరణాములసాక్షిగ బరు
వయ్యె నా దేహంబుబలమింత లేకను॥ సా॥ యమధర్మరాజు యిప్పు డిటు
వచ్చితమ ప్రాణములుదీసుకతర్లె వగచుచ్చోరితంబుగ॥ స॥ ఓసఖినిపుడే
మిజేసితివె చెలి వాసిగ జెప్పుమిపుడు వనరుహాలోచని॥ సా॥ వెన్నుదగిలి
యు మామకన్నులు దెచ్చితి మన్ననతోను రాజ్యమంతయు దెచ్చితి॥ స॥
ఇంకేమాయె నచట బొంకక చెప్పుమి వంకజాక్షిరో నాతో భయమెందు
కేచెలి॥ సా॥ జనకునిపుత్రశతలాభమడిగితిని వినవయ్య నీదుప్రాణము
దెచ్చినానిక-వరచుక్కాపురి వాసునికరుణచేత ప్రాణంబుల దక్కించినా
నిక॥ గీ. శిరమునొప్పిబాసె శీఘ్రముగనాతల్లి, దండ్రిచెంత కిపుడు చేర
వలయు,అడవిలోనవార లడలుచునుండియు, నేమిదలచినారొ నెలతవినవే.
సా.-గీ.రాజవినవయ్య మనమిపుడు రాత్రియందు, పోవవలవదు రేపటిప్రొ
ద్దుగలుగ, పోదమిప్పుడుచూడగా ప్రొద్దులేదు, రాక్షసులు సంచరింతురు
రాత్రివేళ. గీ. యెక్కడైనగాని యింతసేపుండను, ప్రొద్దుబోయె నెలత

పోవగలమొ, సంధ్యవేళ నన్ను జరుగనివ్వరయిటు, వొక్కరాత్రి విడిచి బ్రతుకగలరె.

సంవాదం - ఆదితాళము.

సా॥ అట్లయితె మనమతివేగంబున అందబోమికరమ్మి నాయందు కరుణచేలెమ్మి॥ స॥ వారజాక్షినీవలననుబ్రతికి వారక నెదనంటితల్లి తండ్రుల పొడగంటి॥ సా॥ నేనుచేసినపూజలు మంచివిగనుక నే బ్రతికినావు నామన నుకు దొరవైతివి॥ స॥ నీతిదప్పనినెలతివొట నాఘాతలు మాన్పినావు నాధర్మపత్నివి నీవు॥ సా॥ మీకోసంబై మేనెత్తితి మీసేవలు మరచిమిమ్ము విడిచి గడియబ్రతికిన - కీరవాణి నీకోరికలెల్లను వారక తెల్పు నాతోను నీవాంఛలు దీర్చెద నేను॥ సా॥ వాసిగ చుక్కాపురీశునికృపచే మనమిల్లి పోదాము మనవారినెల్లా చూతాము॥

ఇవ్విధంబున సత్యవంతుండు గమనోన్ముఖుండై తలిదండ్రినిం దలంచి చింతించెనట యెటువలెను.

దర్వు - అటతాళము.

తలిదండ్రు లేమయిరో వోచెలి ననుదలచి యింకెటు బోయిరో కలికిరో నేనెందుకని యిందువస్తి॥ త॥ అప్పుడే పోతుంటిని యీయడవిలో యాపదపాలైతిని యిప్పుడుబోకుంటె యికబ్రతుక లేను॥ త॥ కుటిలుడనై యుంటిగా నాతండ్రి కఠినుడై యుంటిగ తటుకున యెవరైన దండించిరే మో॥ త॥ నేనెట్ల బ్రతికుందును నాతండ్రినిగానక యెటుబోయెనో మానిని నాతల్లి మదినొచ్చెనేమో॥ త॥ ఆకానకంబున నాతలిదండ్రి దక్కజీవించి తేను చుక్కాపురీశుని మ్రొక్కి నుతింతు॥ త॥

ఈరీతిని దుఃఖంచుచు మందగమనులై పోవుచుండగా నక్కడ ద్యుమత్సేనుండు లజ్జచేతన్కుండై సుతునిరాక కెదురు చూచు చుండ యేమని చింతించెను.

క. హాపుత్ర సత్యవంతుడ, నాపాలిటికొడుక నిన్ను నమ్మక నిచటన్
కాపాడుకొనక యుండితి, నేపాపిని నిన్నుదోల చింతించి తిటన్.

దర్వు - ఆదితాళం.

కొడుకురాడాయె నాకోడలెటుబోయె శిడవుచా ఃయెనుయేదైవ తను కొల్తును యెన్నడైనసువాడు యింతసెపుండడు కన్నతండ్రి చిన్ని కొడుకును కన్నుదెరువనిపాపడు॥ కొ॥ యెక్కడనిపోదును నేనెవ్వారి నడుగుదు వొక్కకొడుకునువిడిచి వోర్చెటులుందును॥ కొ॥ యేమినాకర్మము నేనెందుబోదు దైవమా యీయడవిలోను యిల్లు జేయ పాపమా॥ కొ॥ కన్నులువచ్చెను నాకన్నకొడు కెపుడువచ్చును - యెన్నరాని యడవిలోన

యింతకష్టమునొంది పాయక చెన్నుమీరగ మళ్ళి జయము చేకొందాము ఆలాగె కానివ్వ మాలస్యమేలా చురా - రంపివాలా యమునుగతమ వాంఛ తొటులుందో - ధరచుక్కాపురి వరధామూని నమ్మిన మనల దయనుంచి పాలించు వాంఛలీడేరు।

మత్తకోకిల. ఇవ్విధంబున తండ్రికొడుకు లనేకసంభ్రమలీలతో
దివ్యమయిన గజంబు నెక్కియు తేజరిల్లుచు నిజ్జనుల్
మదియతన నత్తగోడలు రమ్యముగ రథమున నెక్కియున్
నవ్యసుందర నృపుల గొనియాడి మ్రొక్కియు నిప్పుడున్.

క. విశ్వమంతాదినీశ్వరుడై, సకలజనులు బొగడ చిత్రాశ్వునకును
యువరాజ్యము శాశ్వతముగ, గట్టి కిరీటాము మంగళారతీయ.

సావిత్రీపరిణయము - యక్షగానము

సంపూర్ణము.

లొక్కడచూతును॥ కొ॥ గడియాలలో కొడుకును నాకండ్లతో జూచితే నిపుడు - చుక్కపురివారికి ముడుపులు నేయిత్తును॥ కొ॥

ఇవ్విధంబున చింతజేయుచుండగ సత్యవంతుడు పత్నీసమేతుండై వచ్చిన కని యెదురు చని గాఢాలింగనంబుజేసి సంతోషాబ్ధినిం దేలి తనయునితో నేమను చున్నాడు.

ఉ. హానుగుణాకరార్కనిభ హస్తుత రత్నమ సత్యవంతనా, కీసమయంబున్ మనసు కెప్పటితీరుగ సమ్మతాయె నీ, భాసుర మోమునందు కళవాడినతీరుగ నున్నదిప్పుడున్, వేసటజెందుటేమి వనవాసులు మిమ్ముల యేమి జేసిరో.

అని యడిగిన తండ్రితో కుమారుడున్ను అత్తతో కోడలున్ను వోర్చి రెటువలె. సం - ద్యు. కొడకా నాకొడకా నాకడుపు నిండెను మళ్లి నీవు వచ్చినావు.

సం॥ నాయనా నీయొక్క యాశీర్వచనములతో నేను బ్రతికినాను॥

భ॥ ఇంతాపని మీకు యెవ్వారుజేసిరే బాల జెప్పవేల॥

సా॥ నీతోడుఅత్తరో నిజముగా నీముద్దుకొడుకును అడుగు తెలునునూ॥

ద్యు॥ కుటీలామెందుకురా నాకొడకా నీకింతేమి కష్టమువచ్చె నష్టమూ॥

స॥ నిద్రబోయితి నేను నీముద్దుకోడాలి నడుగూడి చెప్పమూనుడి॥

భ॥ ఏమేమి జరిగెను యెందుకు జెప్పవే నాతో మోదమూతో॥

సా॥ ఈవేళదినమందు యితనిప్రాణము బోవునాని చెప్పె మౌని॥

ద్యు॥ ఇకయేమిచేతు నాయన నీవేళ దైవముదెచ్చె నైల్యాము॥

స॥ ఇంక వినుండీ నాయింతిసేయగ నేనూ బ్రతికితీ మిమ్ము గలసితీ॥

భ॥ నాతల్లి నీముద్దునాథుని కేమేమి నీవుజేసినావు॥ సా॥ చచ్చేదినం బొసి చయ్యాన నేవెంటబోతి ముందుగాను॥ ద్యు॥ మరియింక యేమాయె మాయమ్మ తెల్పు నాతో చింతనూ॥ స॥ ఏమిదోచదునాకు యెవ్వాడో కాని నిందువచ్చె మోసపుచ్చె॥ భ॥ వచ్చినట్టి పురుషు డెవ్వారో చెప్పవమ్మ ముద్దుగుమ్మ॥ సా॥ చేతగాదనితాను చెట్టుక్రిందను నిదోవచ్చె యముడువచ్చె॥ ద్యు॥ అయ్యయ్యొనాతండ్రి ఆయాసపడ్డావజాల అడవిలోన॥స॥ చెప్పవశముగాదు చెలి నన్ను పోషించినాది తెచ్చినాది ప్రాణములు బెరలించి పట్టుక వేగను సల్పినాను॥ ద్యు॥ ధరణి చుక్కాపురిధాముడు గతి మాకాయె సమ్మతాయె॥

వ. అనిన సావిత్రి యేమను చున్నది.

మామగారు వినుడి మరియొక ముచ్చట నాలుగువరము లడిగినాను యమునితో నేను కనుదోయి రాజ్యము-తండ్రికిపుడుపుత్రశతలాభమును

నాదుపురుషుం డీనమున్నవాక్యములశ్శ్నకో వినవే నాజన్మఫలంబులన్ని నాకనమూరతో నే జేసినఫలము జన్మమునందు నినుజేలుటగలిగెగా ఇక సత్యవంతునికారకు నేనానతో మేనత్తినాను దయూరసభ్రక్తికై - యేసత్య జనులకబ్బనిభాగ్యముమీ సేవజేయగలిగెను మేదినినిమీదగా॥

వ. అని సంతోషిత పులకాంకిత శరీరుండై బిగ్గర కౌగలించుకొని అశ్వపతిరాజు వర్ణించి వచ్చి నేమను చున్నాడు.

సంవాదం - ఆదితాళం.

ద్యు॥ వింటివా యీవెలదిమాటలు చంటిపిల్లా దీని సరసజ్ఞానము॥ ప్ర॥ సుందరి యీసుదతి వెనుకముందు చేయుపుణ్యమున దొరికె మీకు॥ భ॥ సార్వభౌమ సఖియుమంచిది పూర్వమందున నిది పూజమంచిది భామ రో నీభాగ్యమేమందు కోమలి నిక సుజనులు కొనియాడ నన్ను మెచ్చ న్యాయముగాదు పన్నుగా మీసేవచేసి నేనుండ॥ ద్యు॥ కలికి నీవలన నా కన్నులువచ్చె లలిత మాయింటికి లక్ష్మియై వచ్చె॥ ప్ర॥ నేను జేయగా యీకన్య జిక్కెను మీకుమరియీదదక్కెను॥ భ॥ కొడకావినుమింక కొదు వేమి లేదు సువవతి యీజగతిలోపల దొరికె యింతిరో నీవెంతపుణ్యవ తివె సంతసించిరి యీజగతిలోన లేరు॥ సా॥ చుక్కాపురీశుడు నిన్ను మెచ్చెదరు యింత మేలు యేమిజేసెదరు॥ ద్యు॥ కరుణాతోడుత వరుడు నీకెపుడూ వరమిచ్చు॥ రా॥

ఇవ్విధంబున సంతోషమగ్నులై యున్నంత అశ్వపతిప్రతినిధులలో నొక్క రరుదెంచిన సంతోషపడి మద్రదేశంబునుగూర్చి పోయిన తదు పరి యిక్కడ మాళవదేశమందలి సత్యపురి పట్టణవాసు లయినసామంత ప్రధానిసముద్యోగు తదితరజనంబులు వచ్చి ద్యుమత్సేనునితో నేమను చున్నారు.

రాజేంద్ర సాళ్వభూవరాట్సురేంద్ర ఇవ్విధంబునం గొనియాడి ద్యుమత్సేనుండు సంతసించి కుమారకేశ్వరునితో నేమను చున్నాడు.

ద్యు॥ చిన్నతనయ సంతసిల్లి తిటురందు మీరు తడవుసేయకబోవలె నగరము మోదమున నిప్పుడె పూని శత్రులచేత బుధులమైతిమీ॥ రా॥ మనధాత్రి యెక్కడగాని తెలుపుమిపుడూ॥ ద్యు॥ శత్రులెల్లా మృతి జెందినారట వినుమీ మనధాత్రి కేగుదమిపుడూ మరివినుతనయా - యజ మానులు మీగు యెట్లుజేసినాగాని సమ్మతాయెనా - యిన్నిదినంబులు